# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 6 | మే, 2022 | పుటలు 28

## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6-7 | బహిరంగ వేదిక |
| 8-10 | ఆలంబన క్షేత్రం |
| 11 | తెలంగాణ |
| 12-15 | ఆంధ్ర ప్రదేశ్ |
| 16 | ఛత్తీస్ గఢ్ |
| 17 | ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 18 | కలం స్నేహితులు |
| 19 | వివాహ వేదిక |
| 20-21 | ఆరోగ్యమస్తు |
| 22 | సౌందర్యమస్తు |
| 23 | వ్యవస్థాపక సీమ |
| 24 | ప్రతిభాస్థలి |
| 25-26 | భువన కరణం |
| 27 | మన సంపదలు |
| 28 | ఐక్యవేదిక విశేషాలు |


## శ్రీ శ్రీ శ్రీ చిత్రగుప్త మహారాజ్ కి జై

16/4/22 - చైత్ర పౌర్ణమి - చిత్రగుప్త జయంతి సందర్భముగా ...



చిత్రగుప్తుడు హిందూ పురాణాల ప్రకారం మనుషుల పాప పుణ్యాల చిట్టా రాసేవాడు. యమధర్మ రాజు ఆస్థానంలో ఉంటాడు. మనుషులు చనిపోయిన తరువాత వారికి స్వర్గమో, నరకమో ఈయన తేలుస్తాడు. చిత్రగుప్తుడు భారత్ లోనూ, నేపాల్ లోనూ కాయస్థులకు ఆరాధ్య దేవుడు. ఈయన బ్రహ్మ పుత్రుడు కాబట్టి హిందూ పురాణాలలో ఈయనకు ప్రత్యేకమైన స్థానం ఉంది.

వివిధ పురాణాల ప్రకారం బ్రహ్మకు అనేకమంది సంతానం ఉన్నారు. వారిలో వశిష్టుడు, నారదుడు, అత్రి ముని లాంటి వారు మానస పుత్రులు. మరికొంత మంది బ్రహ్మ శరీరం నుండి ఉద్భవించిన వారు. చిత్రగుప్తుడి జననం చాలా రకాలుగా వర్ణించబడి ఉన్నా ఆయన బ్రహ్మ శరీరం నుంచి ఉద్భవించాడు అనేది ఈ కథనాలన్నింటిలో కనిపించే ఉమ్మడి సారాంశం.

బాగా ప్రాచుర్యం చెందిన కథ ప్రకారం బ్రహ్మ మరణించిన వారి లోకాన్ని యముడికి అప్పగించాడు. యముడు తన దగ్గరికి వచ్చే అనేక ఆత్మలను నియంత్రించ లేక అప్పుడప్పుడూ వారిని స్వర్గానికి లేదా నరకానికి పంపించడంలో పొరపాట్లు జరిగేవి. బ్రహ్మ యముడిని ఈ పొరపాట్లు సవరించుకోమని హెచ్చరిస్తాడు కానీ ఒక్కో జీవి ఎత్తే ఎనభై నాలుగు జన్మల వలన తనకు నిర్వహించడం కష్టంగా ఉందని తెలియజేస్తాడు. దాంతో బ్రహ్మ ఆ సమస్యను పరిష్కరించడానికి కొన్ని వేల సంవత్సరాల పాటు తపస్సు చేశాడు. ఆఖరున కళ్ళు తెరిచి చూసే సరికి తనకు ఎదురుగా ఒక వ్యక్తి కలం, కాగితం పట్టుకుని కనిపించాడు. చిత్రగుప్తుడు బ్రహ్మ శరీరం నుంచి ఉద్భవించాడు కాబట్టి ఆయనకు జన్మించిన వారసులను కాయస్థులు అని కరణాలు ని వ్యవహరిస్తారు.

మొదటగా బ్రహ్మ మనసులో ఆలోచనగా మొదలై (చిత్ర), మిగతా దేవతలకు తెలియకుండా (గుప్తంగా) సృష్టించబడ్డాడు కాబట్టి అతని పేరు చిత్రగుప్తుడు అయ్యింది.

*- సేకరణ పి ఆర్ ఎస్ మూర్తి*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## శిష్టకరణ మేరేజ్ బ్యూరోల ఐక్య వేదిక

మన శిష్టకరణాలలో శిష్టకరణాల కోసం మేరేజ్ బ్యూరో లు నిర్వహిస్తున్న వ్యక్తులు వివిధరాష్ట్రాలలో, జిల్లాలలో ఉన్నారు. అలాంటివారినందరిని ఒకదగ్గర చేర్చాలనే ఉద్దేశంతో వారిగురించే ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపు పెట్టడం జరిగినది.

మీలో ఎవరైనా శిష్టకరణ మేరేజ్ బ్యూరోలు, వివాహ సంబంధాలు కుదిర్చేవారు ఉన్నట్టయితే వెంటనే మీ పూర్తిపేరు (ఇంటిపేరుతోసహా) ఊరు, వాట్సాప్ నెంబరు, మీ విజిటింగ్ కార్డు నాకు పెర్సనల్ గా పంపండి నా నెంబరు 9247783307. బ్యూరో నిర్వాహకులకు మాత్రమే ఈ గ్రూపు వేరే వారెవరూ చేరకూడదు. దీనిలో మేరేజ్ బ్యూరో నిర్వాహకులు పరస్పరం సమాచారం పంచుకుని "శిష్టకరణాల వివాహాలు" తొందరగా కుదిర్చి ఎక్కువ కళ్యాణాలకు తోడ్పడాలని మా ఆకాంక్ష.

*- సదాశివుని లక్ష్మణరావు, విశాఖపట్నం*

## విశ్వభారత్ తెలుగు దినపత్రిక ప్రారంభం

ఉగాదిపర్వదినంనాడు మన శిష్టకరణ పాత్రికేయులు, సాహితీకళాకారులు శ్రీ బలివాడ రమేష్ గారు ఛీఫ్ ఎడిటర్ గా నూతన తెలుగు దినపత్రిక విశ్వభారత్ ప్రారంభసంచికను విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో విడుదలచేశారు. నాలుగుపేజీల వార్తలతో. వార్తాకథనాలతో, వార్తా వ్యాఖ్యలతో, ప్రతీరోజూ సీనియర్ కార్టూనిస్టు జెన్నా గారి ఒక కార్టూన్ తో సర్వాంగసుందరంగా తయారయి మీముందుకొస్తోంది. విశ్వభారతికి 'లేఖటీం' శుభాకాంక్షలు అందిస్తున్నది.


ప్రజా పాంచజన్యం
విశ్వభారత్
తెలుగు దినపత్రిక
అప్పుల ముప్పు..!

## గ్లోబల్ కాయస్థ సమావేశం, ఢిల్లీ

కరణం శిష్టకరణం కాయస్థ ఒకే వేదికపై కలవాలని సంకల్పించిన గ్లోబల్ కాయస్త కాన్ఫరెన్స్ సంస్థ వారు ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరణం నుంచిశ్రీ అవిలాల శ్రీధర్, శిష్టకరణం నుంచి శ్రీ కొట్టక్కి సందీప్ మరియు ఢిల్లీలోని కాయస్థులు విచ్చేశారు. ఢిల్లీ గడ్డపై తాను చేసిన సేవా కార్యక్రమాలకు శ్రీ అవిలాల శ్రీధర్. ఒక అవార్డు అందుకున్నారు.

ఆ కార్యక్రమం అనంతరం అఖిల భారత కాయస్త మహాసభ దేశ అధ్యక్షులు శ్రీ శుభోద్ కాంత్ సహాయ్ మర్యాదపూర్వకంగా వారి స్వగృహం నందు కలిసిన శ్రీధర్, సందీప్ మరియు ఇతర కాయస్త నాయకులను వారి వారి స్వగృహమునందు కలిశారు.






శ్రీ సందీప్ కొట్టక్కి మరియు శ్రీ అవిలాల శ్రీధర్‌తో అఖిల భారత కాయస్థ మహాసభ జాతీయ అధ్యక్షులు శ్రీ సుబోధ్ కాంత్ సహాయ్, రిటైర్డ్ ఐఏఎస్ శ్రీ అజయ్ శ్రీవాస్తవ, రిటైర్డ్ ఐపిఎస్ & "ది కాయస్త్ ఎన్సైక్లోపీడియా" రచయిత శ్రీ ఉదయ్ సహాయ్, మరియు రి. రిటైర్డ్ ఐపిఎస్ & రాష్ట్రవాది వికాస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ. అనూప్ శ్రీవాస్తవ గార్లు.



జీ ఎమ్ సీ (గ్లోబల్ కాయస్థ కాన్ఫరెన్స్), గ్లోబల్ ప్రెసిడెంట్ శ్రీ రాజీవ్ రంజన్ మరియు శ్రీమతి. రాగిణి రంజన్ తో శ్రీ అవిలాల శ్రీధర్.

# కీర్తి కిరీటాలు

## రాయగఢ్ పట్టణాభివృధి చైర్మన్ గ శ్రీ మహేష్ ఎన్నిక



శ్రీ మహేష్ పట్నాయక్ ఒడిశా రాష్ట్రంలోని రాయగడ మునిసిపాలిటీకి చైర్మన్‌గా ఎన్నికయ్యారు మరియు 30-3-2022న బాధ్యతలు స్వీకరించారు. లేఖ అతన్ని అభినందిస్తుంది.

రాయగడ శిష్టకరణం అసోసియేషన్ 3-4-2022న శ్రీ మహేశ్ పట్నాయక్ సన్మానం కోసం రాయగడలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. రాయగడ శిష్టకరణం సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్ఎస్ఎన్ పట్నాయక్, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పట్నాయక్, సంయుక్త



కార్యదర్శి సారధి పట్నాయక్, సలహాదారు వీఆర్ఎం పట్నాయక్, సాంస్కృతిక కార్యదర్శి బాలకృష్ణ పట్నాయక్, కృష్ణబాబు పాల్గొన్నారు. రాయగడ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ దేవీ ప్రసాద్ పట్నాయక్ కూడా హాజరయ్యారు.

## స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ చే శిష్టకరణాల సన్మానాలు

విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ లో జరిగిన ఒక కార్యక్రమంలో మన శిష్టకరణప్రముఖులు ను స్నేహాంజలి ఆర్ట్స్ అసోసియేషన్ వారు వారి 31 వ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. వీరికి 'లేఖ' అభినందనలు

1) శిష్టకరణకవివరేణ్యులు, సాహితీకారులు అయిన శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్, బెస్ట్ పొయట్ రైటర్ పురస్కారం తో సత్కరించారు.

2) నాట్యగురువు అయిన శ్రీ రఘుపాత్రుని నాగరాజ్ పట్నాయక్, బెస్ట్ కొరియోగ్రాఫర్ పురస్కారం.

3) శిష్టకరణం ప్రముఖ గాయకులు శ్రీ కొట్టక్కి రమేష్ కుమార్ పట్నాయిక్, బెస్ట్ సింగర్ పురస్కారం దక్కాయి.




## శిష్టకరణాలకు బాల సాహిత్య పురస్కారాలు



3-4-2022 నాడు పార్వతీపురంలో మంచిపల్లి సత్యవతి స్మారక ఉగాది జాతీయ పురస్కార ప్రదాన కార్యక్రమంలో బాలల కథలలో ద్వితీయ బహుమతిని అందుకున్న శ్రీ బి.వి. పట్నాయిక్, బాలగేయముల విభాగంలో ద్వితీయ బహుమతిని అందుకున్న శ్రీ రావుపల్లి వాసుదేవరావు గారు మరియు బాలల కథలలో కన్సోలేషన్ బహుమతి పొందిన శ్రీ ఆదిత్య పట్నాయిక్ .ాజాం రచయితల వేదిక సభ్యులు,ఈ కార్యక్రమిలో మరో శిష్టకరణ సాహితీవేత్త శ్రీ కుదమ తిరుమలరావు లను ఉగాది బాలసాహిత్య సన్మానం పొందారు.



## స్టీలు ప్లాంట్ సంఘ ఎన్నికల్లో గెలుపు



23-4-2022 శనివారం నాడు జరిగిన ప్రతిష్టాత్మక విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో మన శిష్టకరణప్రముఖులు, ప్రముఖ కార్మికనాయకులు శ్రీ దశమంతరావు (దశమంత్రి) ఆదినారాయణ గారి నాయకత్వం లో A I T U C విజయము సాధించినందుకు విజయానికి కారకులైన ప్రధానకార్యదర్శి శ్రీ దశమంతరావు (దశమంత్రి) ఆదినారాయణ మరియు వారి టీమ్ లో వున్న మన బంధువర్గానికి 'లేఖ"అభినందనలు.

## మహాత్మా గాంధీ – వావిలాల స్ఫూర్తి పురస్కారం



రెవెన్యూ హోమ్, బెలగాం, పార్వతీపురంలో జరుగిన ఒక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి, పార్వతీపురం వారు మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ పాలతేరు సూర్యప్రకాశరావు (పి యస్ ప్రకాశరావు) గారికి మహాత్మా గాంధీ- వావిలాల స్ఫూర్తి పురస్కారమును అందజేసి గౌరవించారు.

## భారతనిధి సేవలకు గుర్తింపు

మానవతావాది శ్రీ డి. ఎస్.వి.గోపికృష్ణ, ఫౌండర్, ఛైర్మెన్, భారతనిధి ఫౌండేషన్ వైజాగ్ ను ఉగాది రోజున సత్కరించారు. ఈ సత్కారం ఆర్ట్ అఫ్ లివింగ్ మరియు వైశాఖి స్పోర్ట్స్ క్లబ్, మురళీనగర్ సంయుక్తముగ నిర్వహించారు. శ్రీ గోపికృష్ణ నిస్వార్ధ సేవలు సమాజానికి ముఖ్యముగా విద్య రంగం, మహిళా సాధికారత లలో ఎనలేని సేవలు అందించారు. శ్రీ హరినాథ్ జిల్లా జడ్జి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.



## ఆంధ్రా క్రికెట్ సంఘం సత్కారం

శ్రీ బుడుమూరు రాజేష్, శ్రీకాకుళం నకు, ఆంధ్రా క్రికెట్ సంఘం తరపున అతిథి గా పిలచి, ఘనముగా సత్కరించారు.



# కీర్తి కిరీటాలు

## ఉగాది బహు కార్యక్రమాల్లో కవి శేఖర్



మన శిష్టకరణ ప్రముఖ సాహితీవేత్త శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు 1-4-2022 నాడు పూర్తిగా బిజీ షెడ్యూల్ లో ఉండి వారి సంస్థ సహృదయసాహితి ఆధ్వర్యంలో ఉగాదివేడుకలు, పంచాంగశ్రవణం, కవిసమ్మేళనం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. అది అయిన వెంటనే మన కలంస్నేహితులు కార్యక్రమంలో కూడా చురుకైన పాత్ర వహించారు. వారి కార్యక్రమానికి హాజరైన మన శిష్టకరణ కవులందరికీ ముఖ్యఅతిథి డా. కూటికుప్పల సూర్యారావు గారిచే చక్కని పుస్తకాలు, జ్ఞాపికలు అందజేశారు. అలాగే ఎంతో అభిమానంతో మన కలంస్నేహితులు కార్యక్రమానికి హాజరయిన శిష్టకరణసభ్యులందరికి ఎంతో విలువైన కథలపుస్తకాలు ఉచితంగా అందజేశారు.




విశాఖపట్నం లో జరిగిన శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యుల వారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన సభలో శేఖరమంత్రి ప్రభాకర్ గారి కవితా పఠనం అప్పలాచార్యుల వారి పై .



విశాఖపట్నం లో రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర పర్యాటక శాఖ, మరియు జిల్లా యంత్రాంగం తరపున ఉగాది సత్కారం ముఖ్య అతిథి పర్యాటక మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జునుడు ఇతర ప్రజాప్రతినిధుల సమక్షంలో అందుకుంటూ ...




భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ 15 ఏప్రిల్ 2022.



అఖిల భారతీయ సాహిత్య పరిషత్ కార్యదర్శి గా ఆంగ్లేయుల ఏలుబడి అంతులేని దోపిడీ పుస్తకావిష్కరణ సభలో15-4-2022

## "ఆచార్యదేవోభవ" పుస్తకానికి పలు ప్రశంసలు




రాజాం రచయితల వేదిక సభ్యులు, కొత్తవలస యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కుదమ తిరుమలరావు పలు ఉగాది పురస్కారాలు, ప్రశంస పత్రాలు పొందారు. వాటిల్లో కొన్ని:

1) రాజాం నగర పంచాయతీ పరిధిలో గల కొత్తవలస ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపొందించిన ఆచార్యదేవోభవ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శాసనసభ డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆవిష్కరించారు.

2) కవికులం సాహిత్య వేదిక ప్రశంసాపత్రం.

3) హైదరాబాద్ కు చెందిన మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ వారు ఉగాది, శ్రీరామ నవమి సందర్భాలను పురస్కరించుకొని కవితలను ఆహ్వానించగా తిరుమలరావు పంపిన రచనలు సంకలనాలలో ముద్రణకు అర్హత పొందాయి.

4) సాహితీబృందావన ఉగాది పురస్కారం- ఉగాది విశిష్టత అను అంశంపై కవితా తోరణం పేరిట కవితలను ఆహ్వానించగా తిరుమలరావు శుభకృతి నవదీప్తి అను కవితను పంపి, పురస్కారానికి ఎంపికైనారు.

5) మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవాసంస్థ వారు ఇటీవల ఉగాది సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో కవితల పోటీలు నిర్వహించగా తిరుమలరావు పంపిన కవిత ద్వితీయ స్థానానికి ఎంపికైంది. తెలుగుస్ఫూర్తి అను కవితను పంపిన తిరుమలరావు, విజేతగా నిలిచి, ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతిని పొందారు.



## విజయవాడ లో ఉగాది విశిష్టరత్న పురస్కారాలు

కళామంజరి సంస్థ వారు వివిధ రంగాలలో సేవచేస్తున్న ప్రముఖులకు ఉగాది విశిష్టరత్న పురస్కారాలు 1-4-2022 నాడు రాత్రి 7 గం.లకు విజయవాడ సత్యన్నారాయణపురం, ఘంటసాలవెంకటేశ్వరరావు కళావేదికలో ఘనంగా జరిగిన శుభకృత్ ఉగాది వేడుకలలో అందజేశారు. కళామంజరి వారినుంచి ఉగాది విశిష్టరత్న పురస్కారం అందుకున్న మన శిష్టకరణ సేవాతత్పరులు, రియల్ ఎస్టేట్ వ్యాపారి, బిజెపి విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఒబిసి మోర్చా అధ్యక్షులు, కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం ప్రధానకార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ప్రథమ ఉపాధ్యక్షులు, జాతీయ శిష్టకరణ ఓబిసిసాధనసమితి నాయకులు అయిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్. మరియు శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ వారికి కుటుంబసభ్యులతో అమ్మవారికి సారె సమర్పించే అరుదైన అవకాశం దక్కింది .



## "తానా కవితాలహిరి" లో మన కవులకు గౌరవం



అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహించిన కవితలహరి పోటీల్లో విజేతలుగా నిలిచిన కలం స్నేహితులు కళావేదిక సభ్యులయిన మన సామాజిక వర్గం నుండి ఎంపికైన శ్రీయుతులు కుప్పిలి వెంకట రాజారావు మరియు శ్రీయుతులు మోటూరు నారాయణరావు విజేతలుగా నిలిచినందున తెలుగుభాష ఖ్యాతిని నలుదిశలా వ్యాపింపచేసిన మీకు లేఖ అభినందనలు. ఇలాగే తెలుగుభాష అయిన మన మాతృభాష బిడ్డగా చాలా ఆనందంగా ఉంది. ఒకరు తెలంగాణ నుండి మరొకరు ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొని కరణమన్న ఖ్యాతి దశదిశలా వ్యాపింపజేస్తున్న మీకు మకరంద మనోహర అభినందనలు.



# సంపాదకీయం

## శిష్టకరణ సంఘటిత శక్తి

శిష్టకరణ ఆత్మీయ బంధువులు కు 'లేఖ'హృదయ పూర్వక నమస్సుమాంజలి మరియు శుభకృత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

ఈ ఆర్థిక సంవత్సరం మన పండుగ తో మొదలయ్యింది. ప్రతి ఒక్కరికి శుభ లాభాలు చేకూర్చల్ని ఆకాక్షిస్తూ ...



శిష్టకరణ జాతి సమిష్టి గా, సంఘటితమైతే ఏమైనా సాధించవచ్చని ఉగాది ముందు రోజు జరిగిన కలం స్నేహితుల కవి సమ్మేళనం లో నిరూపించారు. కవి సమ్మేళనం కంటే ఎక్కువ శిష్టకరణాల ఆత్మీయ కలయిక అనిపించింది. ఒకరినొకరు ఆత్మీయముగా, పరిచయం ఉన్న లేకపోయినా,అన్ని భేషజాలు పక్కన పెట్టి పలకరించుకోవడము ముచ్చట కొలిపింది. మరో విశేషము ఏమంటే ఎన్నో సంఘాలు మనవారు ఏర్పరుచుకున్నారు. ఇక్కడకు వచ్చినవారు ఎదో ఒక సంఘము లో ఉన్నారు. ఎవరికి ఎన్ని అపర్ధాలు ఉన్న అంత కలిసి సరదా గా గడిపారు. ఈ కార్యక్రమంలో యువత కూడా హాజరు అయ్యి ఉత్సాహముగా పాల్గొనటము హర్షణీయం. ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు అన్ని సంఘం వాళ్ళు కలిసి మరిన్నీ జరుపుకోవాలని, ఒక "సమాఖ్య" గా కాలక్రమేణా ఏర్పాటు అయి మన ఐక్యత, సంఘటిత శక్తి గ ఎదుగుతామని ఆశిద్దాము.

మన శిష్టకరణాల ఆలోచనలో చాలా మార్పు కనిపిస్తుంది. సామాజిక మాధ్యమాలలో వచ్చిన విప్లవం మనవారిని దగ్గర చేస్తుంది. అలాగే శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్, కెరీర్ హెల్ప్, ప్రవాసాంధ్ర వారి సమూహాలు, హైదరాబాద్ ఐక్యవేదిక లు రాష్ట్ర, ప్రాంతీయ సంఘాల కు అతీతముగా నడుస్తున్నాయి. ఇలాగే మరిన్ని శిష్టకరణ సమూహాలు ముమ్ముందు మరిన్ని వచ్చి మన జాతి ఐక్యత వర్ధిల్లి, శిష్టకరణాలు కూడ రాష్ట్ర, దేశ రాజకీయాల్లో పట్టు సాధించాలని, సాధిస్తారని లేఖ విశ్వసిస్తుంది. దానికి శుభకృత్ ఉగాది సంవత్సరం నాంది .

*-జె.వి. చంద్రబాబు & లేఖ బృందం*

# ముఖాముఖీ

## సమాజ సేవలో విద్యావేత్త



**శ్రీ బలివాడ మల్లేశ్వర రావు**

| | |
|---|---|
| తండ్రి | : కీ. శే. బలివాడ ఈశ్వర సత్యనారాయణ |
| తల్లి | : దివంగత శ్రీలక్ష్మి |
| జీవిత భాగస్వామి: | శ్రీమతి కల్యాణి |
| స్వస్థలం | : ఇప్పిలి, శ్రీకాకుళం జిల్లా |

జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ పదవులు చేపట్టి విద్యావ్యవస్థకు అపారమైన కృషి చేసిన మన శిష్టకరణం వ్యక్తి గురించి తెలుసుకుని లేఖ బృందం ఆశ్చర్యపోయింది. వారు శ్రీకాకుళం జిల్లాలోఉన్నత పాఠశాలల స్థాయిలో వృత్తి వ్యవస్థను తీసుకురావడంలో మార్గదర్శకులు కావటం నిజంగా చెప్పుకోదగ్గ అంశం. అతని గురించి తెలిసిన తరువాత, లేఖ సమయం తీసుకోలేదు విద్యావేత్త శ్రీ బలివాడ మల్లేశ్వర రావు వద్దకు చేరుకోవడానికి మరియు మన లేఖ పాఠకుల కోసం అతని నుండి లోతైన సమాచారాన్ని సేకరించాము.

**దయచేసి మీ విద్య గురించి మాతో పంచుకోండి.**

నేను నా ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యను రాజాం, గార వంటి చిన్న పట్టణాలలో చదివాను. శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి బి.ఎ డిగ్రీ మరియు B.Ed. విజయనగరం మహారాజా కళాశాల నుండి, విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ నుండి రాజకీయాలు & పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో M.A. శ్రీకాకుళం నుండి బ్యాచిలర్ ఆఫ్ లా, శ్రీకాకుళంలోని అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి LLM మరియు M.Ed. అన్నామలై విశ్వవిద్యాలయం నుండి పొందాను.

**దయచేసి వృత్తి పురోగతి మరియు విజయాల గురించి మాకు చెప్పండి.**

లెక్చరర్‌గా వృత్తి ప్రారంభించి జిల్లా విద్యాశాఖ అధికారి స్థాయికి చేరుకుని శ్రీకాకుళం జిల్లాకు పనిచేశాను. మూడు ప్రధాన లక్ష్యాలు సార్వత్రిక ప్రాప్యత, నిలుపుదల మరియు సాధనతో భారత ప్రభుత్వంచే ప్రకటించబడిన జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం (DPEP)లో కూడా నేను పనిచేశాను. డాక్టర్ జవహర్ రెడ్డి, IAS నన్ను DPEP కోసం అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు తీసుకోవాలని ఒత్తిడి చేశారు. నా కృషి మరియు అంకితభావం వల్ల చాలా మంది జిల్లా కలెక్టర్ల పురస్కారాలు గెలుచుకున్నాను.

నేను DIET (డిస్ట్రిక్ట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్), NCLP (నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్) కి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కూడా పనిచేశాను. KGBVలు, మోడల్ స్కూల్స్ మరియు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్థాపనలో నేను కీలక పాత్ర పోషించాను. విద్యా రంగానికి నేను చేసిన కృషికి గాను గవర్నర్ గౌరవనీయులైన విశ్వభూషణ్ హరి చందన్ మరియు AP ఉమ్మడి రాష్ట్రానికి చెందిన గవర్నర్ గౌరవనీయులైన ELN నరసింహన్ నుండి అవార్డులు అందుకున్నాను.

2009 లో స్వీడన్‌లో అమలవుతున్న విద్యావిధానం గురించి తెలుసుకునేందుకు నేను అక్కడికి వెళ్లాను. ఉన్నత పాఠశాల స్థాయిలో వృత్తి విద్యను అమలు చేశాను.

**పదవీ విరమణ తర్వాత మీ కార్యకలాపాలు ఏమిటి?**

నేను 2013 లో రిటైరయ్యాను. అప్పటి నుంచి సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నాను. రెడ్ క్రాస్ సొసైటీలో సెక్రటరీగా చేరాను. నేను సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కి మరియు శ్రీకాకుళం శిష్టకరణం అసోసియేషన్‌కి కూడా అధ్యక్షుడిని.

**మన శిష్టకరణాలకు మీరిచ్చే సందేశం ఏమిటి?**

శ్రమ, విశ్వాసం, నమ్మకం మరియు ఏ వృత్తిలో అంకితభావంతో మాత్రమే జీవితంలో విజయం సాధ్యమవుతుంది. ఏదైనా సమూహ సాధనకు మన సంఘం సభ్యుల మధ్య ఐక్యత అనేది ఒక మంత్రం. ఏ పనికైనా దృష్టి, దిశ, నిబద్ధత అనేవి పారామితులు మరియు మన లేఖ టీమ్ ఏ పని మీద స్థాపించబడి, అభివృద్ధి చెందుతుందో నేను చూడగలిగాను.

శ్రీ మల్లేశ్వర రావు ఇప్పుడు విద్య, ఆరోగ్యం, విపత్తు నిర్వహణ, సామాజిక బాధ్యత వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అతను శిష్టకరణం అసోసియేషన్ మరియు దాని కార్యకలాపాలలో కూడా చురుకుగా ఉన్నారు. మన సంఘం పట్ల ఆయనకున్న నిబద్ధత, ముఖ్యంగా పదవీ విరమణ తర్వాత అనేది చాలా మందికి మార్గదర్శక మైన అంశం. లేఖ అతని అన్ని ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

*ముఖాముఖీ-జె.వి. చంద్రబాబు*

*సంకలన కర్త-మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## మన భూమి లో పెట్టుబడి చేయండి - ధరిత్రీ దినోత్సవం

ధరిత్రి దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ నెల 22 వతేదిన మనం నివసిస్తున్న భూమి యొక్క మనుగడను కాపాడుట కోసం జరుపుకొనబడుతుంది. ఈ సంవత్సరం ముఖ్యోద్దేశం మన గ్రహం లో పెట్టుబడి చేయండి. అంటే స్థిరాస్తి వ్యాపారం లోనో, స్థిరాస్తులు కొనుగోలు, కంపెనీల వాటాలలో పెట్టుబడి పెట్టడం కాదు. భావితరాల మనుగడ కోసం, ఈ భూగ్రహంలో పర్యావరణ పరిరక్షణ కోసం మన యొక్క కృషిని పెట్టుబడిగా మార్చదాం అని అర్థం. ఇపుడే మేలుకోండి. పరిస్థితులు ఇంకా అద్వానంగా మారకముందే, పర్యావరణాన్ని మార్చడం కోసం అన్ని మార్పులు చేసుకోవడానికి ఇది చక్కని సమయం. వ్యాపార వాతావరణం లోనూ, రాజకీయ వాతావరణం లోనూ మార్పులు చేసుకొంటూ, భూ వాతావరణం లో మార్పు కోసం ప్రణాళికలు రూపందించవలసిన సమయం. ఈ సమయంలో నిరంతర ధైర్యంతో, మన యొక్క ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని, మరియు జీవనోపాధి ని కాపాడుకోవడం కోసం మనమందరం కలసి కట్టుగా, ఈ భూగ్రహంలోని పర్యావరణాన్ని కాపాడడం కోసం కృషి అనే పెట్టుబడి పెడదాం.

ఎందుచేతనంటే,

పచ్చదనంతో కూడిన భవిష్యత్తు మాత్రమే సుసంపన్నమైన భవిష్యత్తు గా విరాజిల్ల గలదు. ఈ సమయంలో మనం అందరం పర్యావరణ పరిరక్షణ కోసం (ధైర్యంగా) పని చేస్తూ, కొత్త పద్ధతులు ను (సువిశాలమైన ఆలోచనలతో)ఆవిష్కరిస్తూ, (సమానత్వంతో) ఆచరిస్తూ ముందుకు సాగాలి.ఇది మన అందరితో, అందరి వలన జరిగే పని. వ్యాపార వ్యవస్థలు, ప్రభుత్వాలు మరియు పౌరులు - అందరూ బాధ్యులు కనుక, అందరూ బాధ్యత వహించాలి. పర్యావరణాన్ని పరిరక్షించండి. భూ గ్రహాన్ని కాపాడండి.

*- అనంత ప్రసాద్ డొంకాడ*



## అంతర్జాతీయ ధరిత్రీ దినోత్సవం - 22/4/2022

పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కల్పించడమే దీని ముఖ్యోద్దేశం. మొదట ఐక్యరాజ్య సమితి 1969 మార్చిలో జాన్మెక్కల్ తో ప్రారంభించింది. ఆ తరువాత అమెరికా రాజకీయ వేత్త గెలార్డ్ నెల్సన్ ప్రారంభించాడు. 1962లో సెనెటర్ నెల్సన్ కి వచ్చిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. తన చుట్టూ ఉన్న వాతావరణం కలుషితం అవడం గమనించి అందరికీ ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన కల్పించేందుకు నెల్సన్ ఒక నిర్ణయం తీసుకున్నాడు. తరువాత ప్రెసిడెంట్ కెన్నెడీని కలిసి తన ఆలోచనను వివరించాడు. దీని ప్రకారం ప్రెసిడెంట్ కెన్నెడీ అందరికీ అవగాహన కలిగించేందుకు దేశమంతటా పర్యటించాల్సి ఉంటుంది. ఈ ఆలోచన నచ్చిన కెన్నెడి పర్యటించేందుకు అంగీకరించాడు. కాని ప్రెసిడెంట్ కెన్నెడీ పర్యటన సఫలీకృతం కాలేదు. ఎవరూ ఈ సమస్యపై అప్పటి సమాజం పెద్దగా పట్టించుకోలేదు. 1969లో సెనెటర్ నెల్సన్ మరో ఆలోచన వచ్చింది. మన వాతావరణంలో జరిగే మార్పులను వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో, మనవంతు ఏమి చేయాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నాడు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ ఒక పత్రిక ద్వారా ప్రజలకు ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించాడు. 1970 ఏప్రెల్ 22న మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగింది. ఆ రోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకొనేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలోని ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తరువాత ప్రపంచ వ్యాపితమైంది. ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు " ఎర్త్ డే నెట్ వర్క్ " ఏర్పడింది.

*- గుంపస్వామి కరకవలస*
*విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు*
*విజయనగరం*




# బహిరంగ వేదిక

## భారతీయ సంస్కృతి క్షీణత: ఎవరు బాధ్యులు?

భారతదేశం దాని గొప్ప సంస్కృతి మరియు లోతైన పాతుకుపోయిన సంప్రదాయాలకు గుర్తింపు పొందింది. భారతీయ విలువలు నిస్సందేహంగా అనేక మార్పులు మరియు మార్పులకు లోనయ్యాయి, ప్రపంచవ్యాప్తంగా పరస్పర చర్య వ్యక్తులు వారి అనుకూలత మరియు సౌలభ్యం ప్రకారం విలువలను వర్తింపజేయడానికి సృష్టించింది. ఏ సమాజంలోనైనా మరియు ఎప్పుడైనా జరగడానికి మార్పు అనివార్యం కానీ మంచి మార్పు కోసం ప్రయత్నించాలి. భారతీయ సమాజం అత్యంత వేగంగా ఆధునికతను సంతరించుకుంటోంది. మారుతున్న భారతీయుల జీవనశైలిలో పాశ్చాత్యీకరణ ప్రభావం కనిపిస్తుంది. ఇతర సంస్కృతి నుండి జీవనశైలిని అవలంబించడం వల్ల ఎటువంటి హాని లేదు కానీ మన స్వంత నైతిక విలువలను మరచిపోవడం తప్పు మరియు దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. నేటి తరం పాశ్చాత్యం వైపు మొగ్గు చూపడం మరియు తన స్వంత సాంస్కృతిక విలువలకు దూరంగా ఉండటం నిరుత్సాహకరమైన వాస్తవం. తమ కొడుకు తమ సంక్షేమం గురించి పట్టించుకోకుండా యునైటెడ్ స్టేట్స్‌లో స్థిరపడ్డాడని చెప్పడానికి ప్రజలు గర్వంగా భావిస్తారు, కానీ కొడుకు తమ స్వగ్రామంలో తన వంతు బాధ్యతలన్నీ నిర్వహిస్తుంటే వారు సిగ్గుపడుతున్నారు. అమ్మాయిలు సంప్రదాయంగా కాకుండా పాశ్చాత్య దుస్తుల్లో ఎక్కువ సుఖంగా ఉంటారు. నా అభిప్రాయం ప్రకారం, మనలో మనం ఒక బలమైన సంస్కృతిని నిర్మించుకుంటే, వస్త్రధారణకు సంస్కృతితో సంబంధం లేదు. పాశ్చాత్య సంస్కృతిని అనుసరించినప్పుడు మాత్రమే ప్రజలు తమను తాము ఉన్నత సమూహంలో భాగంగా భావిస్తారు. ఇది చాలా అసంబద్ధం కాదా? ఏది ఏమైనప్పటికీ, మన భారతీయ సంస్కృతి యొక్క జీవనోపాధిపై ఇప్పటికీ ఒక ఆశాకిరణం ఉంది, ఇది గొప్ప దేశ విగ్రహ నిర్మాణాన్ని ప్రతిష్ఠించడానికి యువతలో బలమైన విలువ గల వ్యవస్థను పెంపొందించడానికి, చిన్న పిల్లల తల్లిదండ్రులు ముందుకు సాగితే మాత్రమే సాధ్యమవుతుంది.

## ప్రపంచ ఆటిజం దినోత్సవం-2/4/2022



# ఆలంబన క్షేత్రం

## ఎండాడ సంఘం ఉగాది నిత్యావసరాల వితరణ

శిష్టకరణం సేవా సంఘం, ఎండాడ నిన్న సాయంత్రం నిర్వహించిన ఉగాది కానుకలు కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు.

25 కేజీల బియ్యం, ఐదు కేజీలు గోధుమపిండి పంచదార చింతపండు వంట నూనె ఉప్పు కారం ఇలా చాలా సామాన్లు ఒక కుటుంబానికి నెలరోజులు సరిపడే సరుకులతో పాటు ఒక చీర ఒక దుప్పటి కూడా ఇచ్చి మన కుటుంబీకులను ఆదుకున్న ఎండాడ సంఘం వారికి ప్రత్యేక అభినందనలు. మొదటి కార్యక్రమాన్ని ఇంత ఘనంగా చేసి సుమారు 200 మంది జనాన్ని సమకూర్చి ఒక కుటుంబం లాగా కోలాహలంగా ఆద్యంతం కార్యక్రమాలతో అలరించిన ఈ ఉగాదికి కార్యక్రమం దేవుని సన్నిధిలో జరగడం మరింత ప్రశాంతతను ఆహ్లాదాన్ని కలిగించింది.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ కండువాలు శాలువాలు జ్ఞాపికను ఇచ్చి బహూకరించిన ఎండాడ పెద్దలకు పేరు పేరున ధన్యవాదాలు ముఖ్యంగా అధ్యక్షులు శ్రీ DV రమణ గారికి ప్రధాన కార్యదర్శి శ్రీ కల్లేపల్లి శంకర రావు గారికి లేఖ ప్రత్యేక అభినందనలు.





## బస్ షెల్టర్ నిర్మాణం

విశాఖపట్నం, మధురవాడ మిథిలాపురి కాలనీ రోడ్ లో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుదరి బస్ షెల్టర్ మన శిష్టకరణాలు కీశే చంద్రమహంతి విశ్వనాధం గారి జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీ గిరీష్ పట్నాయక్ (యల్ ఐ సి) గారు మరియు శ్రీ సుభాష్ పట్నాయక్ (అడ్వొకేట్ ) గారు నిర్మించి ఇరువై రెండు సవత్సరాలు అయిన సందర్భముగా.




## బెహరా ఉమామహేశ్వర్ రచనలు పాఠశాలలకి సరఫరా

జాతీయస్థాయిలో మన్ననలు పొందిన మన శిష్టకరణం ఉపాధ్యాయులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా రాష్ట్రపతి అవార్డు పొందిన ప్రముఖకవి శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు గారు గంగరేగువలస లో ఉంటున్న మన శిష్టకరణ నాయకులు శ్రీ పోలాకి అప్పారావు గారి నివాసానికి విచ్చేసి మర్యాదపూర్వకంగా కలిసి శిష్టకరణసమాజానికి దీర్ఘకాలంగా సేవలందించినందుకు శాలువాతో గౌరవించి ఆయన రాసిన పుస్తకం బాపూజీబాట మరియు నటరాజ్ కలాల ప్యాకెట్ ను శుభకృత్ ఉగాది కానుకలుగా అందించినారు.

శ్రీ బెహరా ఉమా మహేశ్వర రావు గారు, రచించిన పుస్తకాల్లో కొన్నిటిని కొమరాడ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, శ్రీ ఓలేటి సుధాకర్ గారికి తన అభిమాని శ్రీ పోలాకి అప్పారావు గారిసమక్షంలో, అందజేస్తున్న దృశ్యము. ఇదే విధముగా, విద్యార్థులు చదువుటకు అందుబాటులో ఉంచుటకు గాను, పార్వతి పురం మున్సిపాలిటీ పరిధిలోని, 3 ఉన్నత పాఠశాలలోనూ, మరియు పట్టణానికి సమీపం లో ఉన్న, నరిశిపురము, విక్రంపురం మరియు కోటిపమ ఉన్నత పాఠశాలల కు కూడా సరఫరా చేసి ఉన్నారు. ఆయా పాఠశాల సిబ్బంది ఉమామహేశ్వర రావు గారికి అభివందనలు చేస్తూ ధన్యవాదాలు తెలియజేశారు.





## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ వారి ఈవెంట్ - 11 విజయవంతం

విజయనగరం వాస్తవ్యులు శ్రీమతి బగ్గాం కళ్యాణి గారు, ఈమె భర్త మరియు అత్త, మామ, మరిది, తోటి కోడలు కూడా స్వర్గస్థులయ్యారు. ఒక్క వితంతువు ఫించన్ తోనే ఆమె కొడుకు (17) , కూతురు (14) జీవనం సాగిస్తున్నారు, వీరితో పాటు గా మరిది కూతురు (12) కూడా అనాధ అవ్వడంతో ఈమెతో పాటుగా ఉంచి చూసుకుంటున్నారు.

ప్రస్తుత కాలంలో ఆర్థిక స్థోమత సరిపోక మన మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ గ్రూప్ ని ఆశ్రయించారు. శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ బంధువుల సహాయం నిమిత్తం రూ .9, 300/- రూపాయల కుట్టుమిషన్ ను శ్రీ పాల్తేరు శ్రీనివాస్ పట్నాయక్ కొనివ్వగా, మిగిలిన గ్రూపు బంధువుల సహాయ నిధి నిమ్మిత్తం రూ .16011/- ను. 17. 04.2022 న మదర్ థెరిస్సా కిడ్స్ స్కూల్, అయ్యన్న పేట, విజయనగరం లో, కుట్టు మిషన్ తో సహా 16011 రూపాయలను గ్రూప్ బంధువులు శ్రీ టి.చిరంజీవి, శ్రీ టి.ప్రసాద్,శ్రీ బి.జోగారావు , శ్రీమతి బలివాడ లక్ష్మి చేతుల మీదుగా, శ్రీమతి బి.కల్యాణి కి అందజెయ్యడం జరిగింది.

ఎవ్వరి ప్రయాణ ఖర్చులు వారే భరిస్తూ, సహాయ కార్యక్రమానికి హాజరు అయిన శ్రీ టి. చిరంజీవి (లోకల్ ), శ్రీ టి .ప్రసాద్ (లోకల్ ) , మరియు వారి స్కూల్లో సహాయ కార్యక్రమాన్ని జరుపుకునేందుకు అనుమతినిచ్చినందుకు గాను, శ్రీ బి.జోగారావు (గంట్యాడ నుండి), శ్రీమతి బలివాడ లక్ష్మి (చీపురుపల్లి నుండి). గ్రూపు తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము

*-అడ్మిన్ బృందం*



## ఈవెంట్ - 12

విజయనగరం జిల్లా మామిడిబంధ కోలని, పురిటిపెంట గజపతి నగరం వాస్తవ్యులు. శ్రీ కొట్టక్కి గౌరీ శంకర రావు గారు (Ph 7993675226). ఇతను భార్య తో అద్దె ఇంట్లో ఉండి జీవనాన్ని సాగిస్తున్నారు. వీరి ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేసి పంపించిన, పెద్ద కుమార్తె పరిస్థితులు అనుకూలించక, కుటుంబ కలహాలు కారణంగా పుట్టినింటిలోనే ఉంటున్నారు. రెండవ కుమార్తె ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే. వీరి ఇద్దరి కుమార్తెల పోషకాధారం కూడా గౌరీ శంకర్ గారిదే. ప్రస్తుతం చిరు వ్యాపారం అనగా దేవునికి చేసే వత్తులు అమ్ముకుంటున్న సరి అయిన రాబడి రాక బ్రతుకు భారంగా ఉండి, మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ గ్రూప్ ని ఆశ్రయించారు.

మనమంతా ఆర్థిక సహాయాన్ని అందించగలిగితే, టిఫిన్ కొట్టు పెట్టేందుకే ఈ కుటుంబం ఆసక్తి తో వున్నారు. దయ ఉంచి ప్రతి బంధువు ఆర్థిక సహాయాన్ని అందివ్వాలని కోరుకుంటున్నాము.

*- ఉమా మహేశ్వరరావు పక్కి*

# ఆలంబన క్షేత్రం

## సహాయ అభ్యర్ధన

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ కొర్లాం శ్యామసుందరరావు గారు స్టేజి-4 కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. వీరికి ఎటువంటి ఆదాయంలేదు. దయచేసి దాతలు, శిష్టకరణ మానవతావాదులు సహాయముచేయవలసినదిగా కోరుచున్నాము. వీరి ఫోన్ పే నెంబరు 9849650515 (కొర్లాం శ్యామ్ సుందర్)




## పోలీస్, ఆరోగ్య సిబ్బంది కి భోజనం, మజ్జిగ పంపిణి

న్యూ విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ 350 ప్యాకెట్స్ మరియు భోజనం125 ప్యాకెట్స్. పంపిణీ కార్యక్రమం జరిగింది. విజయనగరం టౌన్ ఏరియాలో మిట్టమధ్యాహ్నం ఎండలో ఎంతో కష్టపడుతున్నటువంటి మన పోలీస్ సిబ్బంది వారికి కొంతమందికీ దూర ప్రాంతం నుండి వచ్చిన వారికి టీం సభ్యుల ద్వారా ఈ కార్యక్రమం జరిపించారు. అదేవిధంగా గవర్నమెంట్ మహారాజా హాస్పిటల్లో 125 మిల్స్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.

*ప్రెసిడెంట్, అంబులెన్స్ శివ*

*సెక్రటరీ, అనిల్ కుమార్, & టీం మెంబెర్స్*





## భారతనిధి చే ఫీజియోథెరపీ కిట్ చేయూత

భారతనిధి ఫౌండేషన్ ఆధ్వర్యము లో ,వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ డి.ఎస్.వి.గోపికృష్ణ రూ .12.000/-విలువచేసే ఫీజియోథెరపీ కిట్టు ఒక పేద కుటుంబము లోని అమ్మాయి బీ. పీ. టి పరీక్షలో రాంక్ సాధించినందుకు గాను బహుకరించారు.ఆమె ప్రతి సెషన్ లో రూ .500/- మరియు ప్రతి రోజు రూ.1000/-వరకు సంపాదిస్తానని ఆ అమ్మాయి తెలిపింది.మా పాలసీ చిన్న వ్యాపారవేత్తలు ను ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు.



## 85 మంది 10 వ తరగతి విద్యార్థులు కు స్టేషనరీ

పట్టణంలో గల బలగ మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో 85 మంది పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే వస్తువులను ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ ఆధ్వర్యంలో డా. అరికతోట కనకరాజు, ఉమ (విశ్రాంత ఆచార్యని) విద్యార్థులకు అందజేసి వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థీ రేపటి తరం అబ్దుల్ కలాం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు పి. స్వామి నాయుడు, జగదీష్, పద్మ కుమారి ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సాకేత్ కు "ప్రణామం ప్రాణదాత"

భరత్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన రక్తదానశిబిరంలో రక్త దానం చేసినందుకు చి. బగ్గాం సాకేత్ పట్నాయక్ (మన శిష్టకరణనాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులయిన శ్రీ బగ్గాం సుధాకర్ పట్నాయక్ గారి అబ్బాయి) "ప్రణామం ప్రాణదాత" అంటూ రక్తదానం చేసిందుకు చక్కని ధృవీకరణపత్రాన్ని అందజేశారు.




Bharath
SUPER SPECIALITY HOSPITALS
PRANAMAM PRANA DATHA
THIS CERTIFICATE IS PROUDLY PRESENTED TO
Mr / Mrs / Ms B. Saketh patnaik
For Voluntarily donating his / her blood.
His / Her noble gesture can help save lives and is highly commendable.
Dated 31-3-2022
Prana Datha
Blood Bank Medical Officer
Medical Director

# ఆలంబన క్షేత్రం

## కుల పెద్దల కు విన్నపం

చిన్నారి ఖ్యాతి ని మన గ్రూప్ బంధువు శ్రీమతి నాగుమంత్రి అనూష పట్నాయిక్ గారి రిఫరెన్స్ తో, మన గ్రూప్ కి పరిచయం చేసి 16 కోట్లు కావలసి ఉండగా.... మన 4 వ సహాయ కార్యక్రమం ద్వారా అతి కొద్దీ మొత్తము మాత్రమే శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ ద్వారా సహాయాన్ని అందించగలిగాము 16 కోట్లు అసాధ్యం అని కొట్టి పారెయ్యకుండా మనం సహయాన్ని అందించాము. మన అందరి దీవెనలతో మరియు స్వచ్ఛంధ సేవా సంస్థలు ముందుకు వచ్చి సహాయం చెయ్యడం ద్వారా 16 కోట్లకు గాను ఇంకా 3.9 కోట్లు మిగిలి వున్నాయి. మన కుల పెద్దలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెలితే బాగుంటుందని మనమందరం కోరుకుందాం. మన కులంలో లేని పలుకు బడి ఏ కులం లో లేదు. అలోచిస్తే ఇది సాద్యం. ప్రతి మన కులం గ్రూపులన్నింటికీ ఫార్వర్డు చెయ్యండి. గూగుల్ లో save khyathi అని సెర్చ్ చేస్తే వెంటనే చిన్నారి ఖ్యాతి సహాయాన్ని అర్థించే సేవా మూర్తులకు కోసం బోసి నవ్వులతో ఎదురు చూస్తుంది. 3.9 కోట్లు త్వరలో కలెక్ట్ అయిపోతుంది. తను బ్రతుకుతుంది. కుల పెద్దలకు విన్నపం

*- పక్కి ఉమామహేశ్వర్ రావు తగరపువలస.*







## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
**Ge.kravi@gmail.com**
**లేదా 9652233372.**

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN
PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## వైభవము గా తెలంగాణ శిష్టకరణ సంక్షేమ సంఘు ఉగాది సంబరాలు

తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు, జాతీయ శిష్టకరణ ఓబిసి సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారి ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ కాలనీలో శిష్ట కరణం సంక్షేమ సంఘం హైదరాబాద్ కార్యాలయ ఆవరణలో శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి.

ఈ ఉగాది సంబరాల్లో భాగంగా ప్రముఖ జ్యోతిష శాస్త్ర పండితులు డాక్టర్ కె వీ ఎం పట్నాయక్ (Ph.D జోతిష్య శాస్త్రము) గారు పంచాంగ శ్రవణం గావించారు. అనంతరం శిష్ట కరణ సామాజిక వర్గం కవులు తమ కవితా గానాలతో కనుల పండుగ గా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ పండుగలు మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తాయని వాటిని పరిరక్షించేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని అన్నారు తెలుగువారికి గొప్ప పండుగ తొలి పండగ ఉగాది అని యుగానికి ఆది గనుక ఉగాది అంటారని ఉగాది పచ్చడి సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన తెలిపారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం నిర్వహించిన శిష్టకరణం సమాజం వారితో పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నానని కొనియాడారు. చందానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి రెడ్డి మంజుల రఘునాథ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉగాది రోజున పంచాంగ శ్రవణం కవిసమ్మేళనం కార్యక్రమాలు తెలుగుతనం ఉట్టిపడే లా చేశ... ష్ట కరణం కులానికి కృతజ్ఞతలు తెలిపా... శిష్ట కరణ జాతీయ ఓబీసీ కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారు మాట్లాడుతూ ఉగాది పండుగను దేశంలోని అన్ని ప్రాంతాలలో అన్ని రాష్ట్రాల్లో వివిధ పేర్లతో నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయమని, ప్రతి వ్యక్తి తమ సంస్కృతి సంప్రదాయాలు గౌరవించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం శిష్టకరణ కవులు శ్రీ పీఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి గారిని, శ్రీ మోటూరి నారాయణరావు రావు పాటు అనేక కవి ప్రముఖులను ఘనంగా సత్కరించడం జరిగింద







## ఘనంగా జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ కృష్ణారావు కి సన్మానం

నగరంలోని హైటెక్స్ భవన సముదాయం లో సంధ్యా ఫైర్ ఇంజనీర్స్ కార్యాలయాన్ని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు గారు, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ గారు కార్పోరేటర్లు వి. జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీ కాంత్ గారు, శిష్ట కరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీ.వీ. కృష్ణారావు, రాజకీయ విశ్లేషకు రాలు ప్రొఫెసర్ ఛాడ రేఖారావు, శ్రీ వైష్ణవ సంఘం అధ్యక్షులు లయన్ ఏ. వేణుమాధవ్, సంస్థ అధినేత యం. అయ్యన్న, ప్రముఖ వ్యాపారవేత్తలు శంకర్ పట్నాయక్, గారు పార్వతీశ్వర రావు గారు, మోటూరి నారాయణరావు, ప్రకాశరావు గారు హజరయ్యారు. ఈ సందర్భంగా సంధ్యా ఫైర్ సెఫ్టీ ఇంజనీరింగ్ సంస్థ అధినేత అయ్యన్న గారు, ముఖ్య అతిథులుగా హాజరయిన మన శిష్ట కరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారిని శాలువతో ఘనంగా సత్కరించారు.



## హైద్రాబాద్ లో చిత్రగుప్త జయంతి వేడుకలు

శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 16/4/22/నాడు చిత్రగుప్తుని జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. చిత్రగుప్త దేవస్థానం, ఇది కందికల్ గేట్ సమీపంలోని ఉప్పుగూడ (హైదరాబాద్)లో జరుపుకుంటున్న చిత్రగుప్త జయంతి ప్రత్యేక సందర్భంలో డి. వి. కృష్ణారావు నేతృత్వంలోని శిష్టకరణముల బృందం. హైదరాబాద్‌లోని శిష్టకర్ణం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి. కృష్ణారావు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. పంచామృత అభిషేకం, అర్చన తదితర పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## విజయ నగరం లో సివిల్స్ లో శిక్షణకు అకాడమీ



అనేక విదేశాలలో అనేక అసైన్‌మెంట్‌లు చేపట్టిన శ్రీ డొంకాడ వెంకటేశ్వర్లు IAS, గ్రూప్స్, రైల్వే రిక్రూట్‌మెంట్ కోసం కోచింగ్ ఇవ్వడం కోసం విజయనగరం టౌన్, R&B గెస్ట్ హౌస్ సమీపంలో, చర్చ రోడ్, విజయనగరంలో ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ IAS కోచింగ్ అకాడమీని ప్రారంభించారని అందరికీ సమాచారం. బోర్డ్ మరియు స్టాఫ్ సెలక్షన్ కమీషన్ మొదలైనవి. IAS, గ్రూప్‌లు, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ మరియు స్టాఫ్ సెలక్షన్ కమీషన్ కోసం ఒక్కొక్క బ్యాచ్‌కు 5 మంది విద్యార్థులను మాత్రమే తీసుకుంటారు.

మన శిష్టకరణాలు కూడా తమ లక్ష్యాలను సాధించడానికి ఇన్‌స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకోవచ్చు.

## "సత్యహరిశ్చంద్ర" గా సాయి శివ అభినయము



శ్రీకాకుళంజిల్లా బ్రాహ్మణతర్లా పట్టణంలో 2 -4-2022 నాడు ఉగాది పర్వదినం వేడుకల్లో భాగంగా చక్కని పౌరాణిక నాటకం "సత్యహరిశ్చంద్ర" ప్రదర్శించారు. ఇందులో ముఖ్యపాత్ర హరిశ్చంద్రుడు వేసింది, కాటిసీనును రక్తి కట్టించి అద్భుతంగా నటించింది మన శిష్టకరణం యువ రంగస్థల నటుడు చి. రఘుపాత్రుని సాయిశివ. (ఫోన్ నెం 9493316130) వీరు మన కలంస్నేహితులు బృందలోని సభ్యులు.

## శ్రీ కాకుళం లో ఉగాది వేడుకలు

శ్రీకాకుళం జిల్లా పాతశ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవస్థానం ప్రాంగణంలో ఉగాదిసంబరాలు ఘనంగా జరిగాయి. మాజీ పార్లమెంటుసభ్యులు శ్రీమతి కిల్లి కృపారాణిగారు ముఖ్యఅతిథిగా హాజరయిన ఈ కార్యక్రమంలో శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు, డి ఆర్ వో శ్రీ బలివాడ దయానిధిగారు, సర్వ శ్రీ బలివాడ మల్లేశ్వరరావు, డి పి దేవ్ గారు, అంబేద్కర్ యూనివర్సిటీ సిండికేట్ సభ్యులు బుడుమూరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు. చక్కని నృత్యాలు, సంగీతకార్యక్రమాలు, భక్తిగీతాలాపన లాంటి కార్యక్రమాలు ఉదయం 9గం నుండి సాయంత్రం వరకు ఎంతో ఘనంగా జరిగాయి. శ్రీమతి పోలుమహంతి సాయిసుజాతగారు భక్తిగీతాలాపన ఆకట్టుకుంది.






## దంత వైద్యశాల ప్రారంభం

విశాఖపట్నం, సీతమ్మధార అల్లూరి విగ్రహం దగ్గర డాక్టర్ కవిత డెంటల్ క్లినిక్‌ని ఘనంగా ప్రారంభించిన సందర్భంగా శ్రీ మరుపల్లి త్రినాథ రావు గారి గర్వించదగిన కుమార్తె డాక్టర్ మరుపల్లి కవితా పట్నాయక్‌ని అభినందిద్దాం. 8886941311 ఫోన్ ద్వారా అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవడం ద్వారా ఏదైనా దంత చికిత్స కోసం సందర్శించవచ్చు. 'లేఖ' డాక్టర్ కవితకు శుభాకాంక్షలు తెలియజేస్తుంది.



## ఏ. ఎస్. ఫౌండేషన్ ద్వారా 108 కళాకారులకు సన్మానం

ఏ ఎస్ ఫౌండేషన్ (అభ్యుదయ సేవ ) ద్వారా 03 వ తేదీ న ఉగాది ఉత్సవాలు అనే కార్యక్రమం జరిపించిన అవిలాల శ్రీధర్ ఏఎస్ పౌండేషన్ ఇంతవరకు అన్నదానం కార్యక్రమాలు మాత్రమే చేసినటువంటి సంస్థ నేడు కళాకారులకు సేవ చేయాలన్న దృక్పథంతో మన కళలకు చేయూత అందించాలని తలచి 108 కళాకారులచే భక్తి పాటలు, జానపద గేయాలు, భరతనాట్యము, పద్యాలు, కవితలు, నగర సంకీర్తన, పల్లె పాటలు, భజన పాటలు,, అన్ని కళలకు ఒక వేదిక మీదకి రప్పించాలన్న ఆకాంక్షతో మొట్టమొదటిసారిగా శ్రీకారం చుట్టిన కార్యక్రమం ఈరోజు వెంకట రామాపురం సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి వేదికగా నయనానందకరంగా జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ద్రావిడ విశ్వవిద్యాలయం విశ్రాంత వైస్ ఛాన్సలర్, సర్వశ్రీ కంకణాల రత్నయ్య, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ మాన్యశ్రీ ఎమ్. సుందర మూర్తి గారు, అనంతపూర్ ప్రిన్సిపాల్ ఎక్సైజ్ సీఐమరియు కార్యనిర్వాహకులు అవిలాల శ్రీధర్, దాల్వాయి గుర్రప్ప నాయుడు గారు, కలకట రెడ్డప్ప గారు, రోహిణి గారు మరియు కళాకారులు పాల్గొన్నారు. వారి వారి కళలను ప్రదర్శించిన ప్రతి ఒక్క కళాకారులను దుశ్శాలువ మరియు ప్రశంసాపత్రంతో సన్మానించిన ఏ ఎస్ ఫౌండేషన్ వారు.



## డా. అబ్దుల్ కలామ్ విగ్రహావిష్కరణ

ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల, షైక్ మొహమ్మెద్పురం లో డా. అబ్దుల్ కలామ్ విగ్రహ ఆవిష్కరణ జరిగింది విగ్రహ దాతలు శ్రీ బలివాడ సురేష్ (పై.జి.టి.ఇంగ్లీష్) ఏ.పే.ఆర్.జె.సి. వారి తండ్రి కీ.శే. బలివాడ .జగ్గుమహంతి గారి జ్ఞాపకార్థం మరియు డా. అరికతోట కనకరాజు దంపతులు కలిసి నిర్మించారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## గ్రంధాలయ నిర్వహణ - అభినందనలు

3-4-2022 నాడు శ్రీకాకుళం పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమం లో స్థానిక ఫాజులబాగ్ పేటలో గల ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయసంఘం శ్రీకాకుళం జిల్లాశాఖ కార్యాలయం ను గాంధీస్మారకనిధి ఉపాధ్యక్షులు HRD డైరెక్టర్ అయిన శ్రీ డి చక్రపాణి IAS గారు సందర్శించారు ఈ సందర్భముగా ఆయన హాజరైన వివిధ గ్రంధాలయపాలకుల నుద్దేశించిమాట్లాడుతూ గ్రంధాలయాలు గ్రామాభివృద్ధి కి పట్టుకొమ్మలని గ్రామాల్లో గ్రంధాలయాలు స్థాపించి పిల్లలంతా పుస్తక పఠనం చేయు విధముగా కృషి చేస్తున్న అధ్యక్షుడు శ్రీ డబ్బీరు గోవిందరావు ను, వారి బృందాన్ని ఆయన అభినందించారు మరియు మద్యనిషేధం గూర్చి అవగాహన కలిగించే బాధ్యత గ్రంధాలయసంఘం చేపట్టాలని, అదే విధంగా మహిళలు గ్రంధాలయాలకు చేరి పుస్తకపఠనం చేసేవిధంగా నిర్వాహకులు ప్రయత్నించాలని కోరారు.

కార్యక్రమంలో శ్రీబలివాడ మల్లేశ్వరరావు, శ్రీపీవీస్ రామమోహనరావు ప్రధానకార్యదర్శి శ్రీ మణిపాత్రుని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ బుడుమూరు గోవిందరావు ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల గ్రంథాలయ పాలకులు పాల్గొన్నారు

ఉత్తమ సేవలందించిన వారికి శ్రీ చక్రపాణి IAS గారు కండువా మరియు జ్ఞాపికతో సత్కరించారు. సన్మానం అందుకున్నవారిలో మన కలంస్నేహితులు-కళావేదిక వ్యవస్థాపక అడ్మిన్ శ్రీ బలివాడ సత్యారావు ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయసంఘం చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకొని ఊరూరా గ్రంధాలయాలు స్థాపించి గాంధీజీ కలను సార్ధకం చేయాలని కోరారు





## సీతమ్మధార సంఘ ఆత్మీయ సమావేశం

సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుభకృత్ ఉగాది పంచాంగ శ్రవణం మరియు పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగినది. విశాఖపట్నం సీతమ్మధారలోని ఆక్సిజన్ టవర్స్ లోని ఫంక్షన్ హాల్ లో శ్రీ తుంబలి ప్రసాదరావుగారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా శ్రీ సదాశివుని వరదరాజు గారు మరియు శ్రీ అల్లెన రమేష్ కుమార్ గార్లు హాజరయారు. ఇతరఅతిథులు శ్రీ యన్ మాధవరావుగారు మరియు శ్రీ బలివాడ రమేష్ లు హాజరయిన ఈ సమావేశంలో జ్యోతిప్రజ్వలన అనంతరం పురోహితునిచే పంచాంగశ్రవణం జరిగింది. తదుపరి శ్రీ సదాశివుని వరదరాజులగారు కొత్తపంచాంగాన్ని ఆవిష్కరించారు.

కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి, శ్రీ సాలూరు మోహనరావుగారు చక్కగా జరిపించారు.తదుపరి హాజరయిన సభ్యులందరికి పంచాంగం పుస్తకాలు మరియు 2022 సం.డైరీలు ఉచితంగా కార్యవర్గ సభ్యులు పంపిణీచేశారు.





## ఆలయ ధర్మకర్త శ్రీ పోలుమహంతి వారి శ్రీరామనవమి ఉత్సవాలు

శ్రీకాకుళం పట్టణంలో పురుషోత్తమనగర్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ వరసిద్ధివినాయక పంచాయతన దేవాలయం ప్రాంగణంలో 10-4-2022 నాడు శ్రీరామనవమి నాడు ఘనంగా జరిగిన శ్రీసీతారామకళ్యాణం. దేవాలయ ధర్మకర్త శ్రీ పోలుమహంతి జగన్మోహనరావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణానికి పురజనులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ జగన్మోహనరావు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు.



## బద్రిమహంతి వారి ఆలయం లో రాములోరి కళ్యాణ్ వేడుకలు

విశాఖపట్నంజిల్లా చోడవరం గోవిందమ్మ కాలనీ లో గత 20 ఏండ్లక్రితం చోడవరంపట్టణవ్ర ముఖులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం కోశాధికారి విద్యావేత్త అయిన శ్రీ బద్రిమహంతి వెంకటరావు గారిచే నిర్మించబడిన శ్రీరామాలయంలో వారి ఆధ్వర్యంలో 10-4-2022 నాడు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాములవారి కళ్యాణం ఘనంగా జరిగింది. శ్రీ బద్రిమహంతి వెంకటరావు దంపతులు బంధుమిత్ర సమేతంగా పాల్గొన్నారు. ఈ కళ్యాణానికి పట్టణపెద్దలు, పరిసరప్రాంత గ్రామాలనుంచి చాలామంది భక్తులు హాజరయి స్వామివారి ఆశీస్సులందుకున్నారు.



## ఆలయ వ్యవస్థాపక వంశజులు సీతారామ కళ్యాణం

శ్రీకాకుళంజిల్లాలో రాజాం దగ్గరగల చీకటిపేట గ్రామంలో వేంచేసియున్న శ్రీరామదేవాలయంలో ఆ దేవాలయం వ్యవస్థాపకులు అయిన కీ.శే. ఆగూరు సూర్యనారాయణగారి మనవడు శ్రీ ఆగూరు గౌరిశంకర్ పట్నాయక్ గారి ఆధ్వర్యంలో 10-4-2022 నాడు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాములవారి కళ్యాణం ఘనంగా జరిగింది. శ్రీ గౌరిశంకర్ పట్నాయక్ దంపతులు బంధుమిత్ర సమేతంగా పాల్గొన్నారు. ఈ కళ్యాణానికి గ్రామపెద్దలు, పరిసరప్రాంత గ్రామాలనుంచి చాలామంది భక్తులు హాజరయి స్వామివారి ఆశీస్సులందుకున్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## నూతన మంత్రివర్యులను అభినందించిన శిష్టకరణాలు

1) 11-4-2022 ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు విజయవాడలోని గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు నూతనంగా మంత్రిగా ప్రమాణస్వీకారం చేసినసందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలియజేసి సత్కరించారు.

2) ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ప్రథమ ఉపాధ్యక్షులు మరియు కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ మరియు కృష్ణాజిల్లా శిష్టకరణంసంఘం అధ్యక్షులు శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్, మంత్రివర్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు కలిసి శుభాభినందనలు తెలియజేసి సత్కరించారు. అలాగే గౌరవ రాజాం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కంబాల జోగులు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

3) ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యు. జె. ఎం. రావు, కొత్తగా నియమింపబడ్డ ఏపీ రాష్ట్ర గౌరవనీయ మంత్రులు శ్రీ ధర్మాన ప్రసాద రావు, శ్రీ బొత్స సత్యనారాయణ, శ్రీ ఆదిమూలం సురేష్, వారి వారి ఛాంబర్లలో కలిసి వారిని అభినందించారు.

4) ఒక ప్రెస్ నోట్ లో శిష్టకరణ బిసి. కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి కంఠి ◌ిమహంతి అనూష పట్నాయక్ మంత్రులు గా నియమించబడ్డవారికి అభినందనలు, బీసీ లకు కట్టి సామజిక న్యాయం చేసిన సి.ఎం. జగన్ కు ధన్యవాదములు తెలిపారు

5) డా. శ్రీనివాస పట్నాయక్, శ్రీకాకళం ఒక పత్రిక ప్రకటన లో ధర్మాన ప్రసాద్ రావు ను అభినందించారు.

6) శ్రీకాకుళం విచ్చేసిన శ్రీ ధర్మాన ప్రసాద్ ని శ్రీకాకుళం శిష్టకరణ సంఘం నాయకులు ఘనముగా సత్కరించారు.

7) తిరుమల స్వామివారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మినిస్టర్ శ్రీ చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ గారిని మర్యాద పూర్వకంగా కలిసి దృశ్యాలతో సత్కరించిన రాష్ట్ర కరణం సంఘం కార్యదర్శి రమణ గారు మరియు కరణం యూత్ అధ్యక్షులు అవిలాల శ్రీధర్.

8) శ్రీ అంబటి రాంబాబు ని కలిసి అభినందనలు తెలిపిన శ్రీ పక్కి అశోక్ కుమార్ (డింగి) అడ్వకేట్, రాంనగర్ వైజాగ్ (బ్లూ షర్ట్)


















## అవిలాల, చిత్తూర్ లో చిత్రగుప్త పూజలు

1) కరణం శిష్టకరణం కాయస్థ కులానికి మూలపురుషుడైన శ్రీ చిత్రగుప్త స్వామీ వారి జయంతి సందర్భంగా అవిలాల గ్రామంలో పూజా కార్యక్రమం మరియు అన్నదానం నిర్వహించిన కరణం సంఘం వారు,ఘనంగా పూజలు నిర్వహించి ప్రసాదం పంచి పెట్టారు. ఈ సందర్భంగా అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ చిత్రగుప్త జయంతిని దేశమంతటా జరుపుకుంటామని ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా మేము కూడా తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామంలో పూజలు చేసి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాదం, అన్నదానం నిర్వహించామని తెలియజేశారు.

2) చిత్తూరు పట్టణము నందు చిత్రగుప్త స్వామి జయంతి పూజా కార్యక్రమం నిర్వహించిన చిత్తూరు జిల్లా కరణం యువజన అధ్యక్షులు నిరంజన్ బాబు











## మహాత్మా జ్యోతీరావుపూలే జయంతి సందర్భముగా నివాళి

11-4-2022 నాడు విశాఖపట్నంలో మహాత్మా జ్యోతీరావు పూలే గారి 195 వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతీరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి వారు వెనుకబడినతరగతుల అభ్యున్నతికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ బిసి కమిషన్ సభ్యులు శ్రీ పక్కి దివాకర్ గారు, విశాఖపట్నం జిల్లా కలెక్టరుగారు, జివియమ్ సి కమిషనర్ గారు హాజరయిన ఈ కార్యక్రమానికి ఏపి రజక కార్పొరేషన్ డైరెక్టరు శ్రీమతి ఈగలపాటి యువశ్రీ గారు, బిజేపి నేత, సెన్సార్ బోర్డు మెంబరు శ్రీమతి కూరాడపావని గారు తదితరులు హాజరయారు.





# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శ్రీ పోలుమహంతి డైరీ నుండి

1)శ్రీకాకుళం పట్టణంలో జరగబోతున్న కార్యక్రమానికి గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్నాయుడు గారిని వారి స్వగృహంలో ఈ రోజు 20 -4-2022నాడు కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించిన మన నాయకులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు మరియు శ్రీ ఆర్ వి యన్ శర్మ

2) శ్రీకాకుళంజిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (SP) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన IPS ఆఫీసర్ శ్రీమతి జి ఆర్ రాధిక, ఐ పి యస్ ను ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, డాక్టర్ బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు.

3) తిరుమల స్వామివారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ పోలు మహంతి ఉమామహేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువతో సత్కరించిన రాష్ట్ర కరణం సంఘం కార్యదర్శి శ్రీ రమణ మరియు కరణం యూత్ అధ్యక్షులు శ్రీ అవిలాల శ్రీధర్.





## సిక్కోలు అభినందన సభ

24-4-2022 ఆదివారం నాడు శ్రీకాకుళం పట్టణంలోని బాపూజీకళామందిర్ లో ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం (63/79) మరియు సిక్కోలుకళాకారులు ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు శ్రీ రఘుపాత్రుని శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ విశేష ఖ్యాతిని కొనియాడారు. శివశ్రీ నృత్య కళానికేతన్ ను స్థాపించిన సన్మాన గ్రహీత వేలాది మందికి శాస్త్రీయ నృత్యం నేర్పించి నృత్య కళ ను సజీవం చేస్తూ రానున్న తరాలకు అందిస్తూ విశేష కృషి అజరామమైనదన్నారు. 23 జాతీయ అవార్డ్ లు,11 స్వర్ణ పతకం లను అందుకున్న ఈ సిక్కోలు ఖ్యాతిని చాటారాన్నారు. కూచిపూడి నృత్య కళ లో విశేషంగా కృషి చేసినందుకు 2017లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన ఉగాది పురస్కారం తో గౌరవించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.నాట్య కళా నైపుణ్యం తో అంతర్ జాతీయ ఖ్యాతిని కైవసం చేసుకున్న ప్రముఖ నాట్యాచార్యులు రఘుపాత్రుని శ్రీకాంత్ ఆంధ్రకళారత్న గా పేరుగాంచారనీ ఏపి రాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వర రావు అన్నారు. జే. సి. ఐ. సెనేట్ పాలిసెట్టి మధుబాబు, ఫ్రెండ్స్ ఆఫ్ ది ఎర్త్ అధినేత డాక్టర్ బగ్గాం శ్రీనివాస పట్నాయక్ లతో పాటు పలువురు కళాభిమానులు, సన్నిహితులు శ్రీకాంత్ ను సత్కరించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ ఈ ఏడాది ఢిల్లీ లో జరిగిన గణంత్ర దినోత్సవ వేడుకల్లో మన శ్రీకాకుళం నుంచి తన శిష్య బృందంతో ఏపి తరపున నాట్యం చేసే అవకాశం తనకెంతోతృప్తినిచ్చిందన్నారు. అదేవిధంగా జూన్ 2022 లో ఇదే బృందం తో అమెరికా లో పర్యటించే అవకాశం లభించిందన్నారు. ఇతర శిష్టకరణప్రముఖులను సభలో దుశ్శాలువలు, మెమొంటో లతో సత్కరించింది.

కార్యక్రమంలో భాగంగా కెరియర్ 2022 జోష్ శివ డాన్స్, బరంపురం జనతాచారీ ఒడిశా శిష్య బృందం సిక్కోలు కళాకారులు సామూహిక నృత్య రూపకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. బి అభిరామ్ చేసిన వెస్ట్రన్ డాన్స్ ఆహూతులను ఉర్రూతూగించాయి. సంగీత కళాకారులు - ఏపి శిష్టకరణ సంఘం సంయుక్త నిర్వహణ లో సి హెచ్ సాయిబాబా వ్యాఖ్యాత గా వ్యహరించిన ఈ అభినందన సభ లో ఏపి శిష్ట కరణ కార్పొరేషన్ సభ్యులు సర్వ శ్రీ సదాశివుని కృష్ణ, ఇప్పిలి జగన్నాథరావు, బుడుమూరు రాజేష్, ఎన్ సి ఎస్ ప్రిన్సిపాల్ పి శ్రీ కాంత్, పెదపెంకి శ్రీరామ్ కుమార్ లతో పాటు పలువరు కళాకారులూ, కళాభిమానులు పెద్దసంఖ్య లో పాల్గొన్నారు. గౌరవ రెవెన్యూశాఖమంత్రివర్యులు శ్రీ ధర్మానప్రసాదరావుగారు వేరే అధికారిక పర్యటన ఉండడంవలన హాజరుకాలేకపోయినా వారి శుభాకాంక్షలు తెలియజేశారు.

సభను జయప్రదంగా నిర్వహించిన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు మరియు బృందానికి అభినందనలు తెలియజేద్దాం.





# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్ గఢ్

## 'హర్షోత్సవ్' - ఉగాది వేడుకలు

ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం అసోసియేషన్ ఎల్లప్పుడూ తమ మహిళా జానపదులకు సాధికారత కల్పించాలని విశ్వసిస్తుంది మరియు దాని నమ్మకానికి కట్టుబడి ఉంది, వారు సాంఘిక సంక్షేమం మరియు సాంస్కృతిక రంగాలలో వివిధ రంగాలలో అద్భుతమైన పని చేసారు. ఈ ఉగాది వేడుకలో మహిళల సాంస్కృతిక గానం మరియు నృత్య ప్రదర్శనలు, ఫంకీల కోసం ఆహార ప్రియుల వినోదం కోసం ఆనంద్ మేళా మరియు మరెన్నో రంగులు చల్లారు. హర్షోత్సవ్ 2022, ఇతర కమ్యూనిటీలను కూడా ఆలింగనం చేసుకుంటూ అందంగా డిజైన్ చేయబడిన కాన్సెప్ట్ ఆనంద్ మేలా. శిష్ట లేడీస్ బహుముఖ ప్రతిభాపాటవాలతో వేదికపై ఓలలాడింది. నిర్వాహకులలో చాలామంది మహిళలు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు, కొందరు ప్రతిష్ఠాత్మక పాఠశాలలను నిర్వహిస్తున్నారు. కొందరు వ్యవస్థాపకులు, ఉద్యోగ హోల్డర్లు హోమ్ మేకర్లు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దులను దాటి భారతదేశం మరియు విదేశాలలో తమ స్ఫూర్తిని ప్రభావితం చేయడానికి వారు తమ రెక్కలను విప్పారు. సిష్టా పురుషులు ప్రదర్శనకు బలమైన వెన్నెముకగా నిలిచినప్పటికీ, అటువంటి గౌరవనీయమైన మహిళల విభాగానికి ఆకాశమే హద్దు.







## "అభినందన స్రవంతి"

ఎన్నో విద్యా సంస్థల ఆలయం,
వివిధ లలిత కళలకు నిలయం,
మనుషుల్లో కనిపించే వినయం,
మనుషుల్లో ఉట్టి పడే విధేయం,
అభిమానం వాళ్ళ ఇంటి పేరు,
మమకారం వాళ్ళ ఒంటి పేరు,
మమతనమతలు పుట్టినూరు,
అనుబంధాలకు పెట్టిన పేరు.
కాయాకష్టం చేసి బ్రతికే వాళ్ళు,
నీతి నిజాయతీని నమ్మే వాళ్ళు,
స్నేహంకోసం ప్రాణాలిచ్చేవాళ్ళు,
దేవుళ్ళుకాక ఏమౌతారు వాళ్ళు,
ఒకరి ఆపదల్లో ఆదుకునే వారు,
స్వార్థాన్నితృణంలా చూచేవారు,
కష్టాన్ని చూచి కరిగిపోయే వారు,
మనుషుల్లో దేవుళ్ళే కదా! వారు.
న్యాయాన్ని ధర్మాన్ని గౌరవిస్తారు,
మన సంస్కారాన్ని నమ్ముతారు,
అతిథుల్ని దేవుళ్ళా ఆదరిస్తారు,
సాంప్రదాయాల్ని బాగా పాటిస్తారు.
తీయని"పాటల పల్లకి" వేడుకలైన,
సామూహిక నృత్య విన్యాసాలైన,
వనభోజనాలైన,విహార యాత్రలైన,
లలితా సహస్ర నామాల పూజలైన,
కరణాల మహిళలు కలసి చేస్తారు,
వారు కలిస్తే పండగ వాతావరణం,
అన్నింటిలో ముందుంటారు వారు,
వారే రాయిపూరు నారీశక్తిమణులు.

వాడాడ ఉమామహేశ్వర్ రావు,
ఖరగపూర్.

# సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## వనితా వేదిక లో ఒక అనుభవం

అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణం అసోసియేషన్ సమర్పించు వనితా వేదిక

అసోసియేషన్ సభ్యులు అందరూ ఎప్పుడు మహిళలకు తమ ప్రతిభను చూపే అవకాశాన్ని కలిగిస్తుంటారు. వారిలో ఉండే అనూహ్యమైన ప్రతిభను వెలికి తీసే పనిలో ఎప్పుడూ ఉంటారు. అందులో భాగమే వనితా వేదిక. మన మూలాలకు మనం వెళ్లి మన భావజాలాన్ని ప్రతిబింబించే ప్రతి కార్యక్రమం దేశవ్యాప్తంగానే కాకుండా ప్రవాస భారతీయులను కూడా ఆకర్షించింది.
మన మహిళలు ప్రవాసాంధ్ర సృష్టికారణ అసోసియేషన్ లో ముఖ్యపాత్రధారులు. వారు సంభాషించుకునే అంశాల్లో కార్యక్రమాల్లో మన సంస్కృతి సంప్రదాయాలను చూపే ప్రయత్నం కనిపిస్తుంది. అందం, అభినయం, నాట్యం, సంస్కృతి, సంప్రదాయం ఇలా ఎన్నో మరెన్నో అంశాలన్నీ కూడా ఈ వేదికపై ప్రదర్శింపబడుతున్నాయి, చర్చించబడ్డాయి.
ఈ వేదిక ముఖ్య సభ్యులు శ్రీమతి సంధ్య రాజ్, శ్రీమతి అనురాధ, శ్రీమతి మాధవి, శ్రీమతి రష్మి, శ్రీమతి రాగ చంద్రిక. సభ్యులందరూ ఎప్పుడు వేదికను చక్కగా కొనసాగిస్తున్నారు. వేదిక యొక్క సభ్యులందరూ ఏదో ఒక చక్కని కార్యక్రమంలో నిమగ్నమై ఉండేలా మన కోర్ కమిటీ సభ్యులు ప్రయత్నిస్తూ ఉంటారు.
వనితా వేదిక అతి ముఖ్యమైన సందర్భాలను పురస్కరించుకొని బహు చక్కటి కార్యక్రమాలను తీర్చిదిద్దుతుంది. సంక్రాంతి మిలన్ అందులోని ఒక చక్కటి కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని పెద్దలందరూ ఎంతగానో మెచ్చుకోవడమే కాకుండా ఇటువంటివి ఇంకా ఇంకా చేయాలని ఎంతోమంది ప్రోత్సహించారు.
వనితా వేదిక అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ సమర్పించిన వేదికలలో అతి పిన్న వయస్సు కలిగిన సమూహము. ఆదిలోనే చెప్పుకోదగ్గ సంఖ్యలో సభ్యులను కలిగి ఉండి తన మొదటి విజయాన్ని నమోదు చేసుకుంది. వనితా వేదిక మునుముందుకు ఇంకా ఎన్నో విజయాలను సాధిస్తూ ముందుకు సాగిపోవాలని, తనదైన ముద్ర వేయాలని ఆశిస్తున్నాం.



*శ్రీమతి రష్మీ శశాంక్,*
*హైదరాబాద్*

## శుభకృత్ ఉగాది సందర్భంగా వీడియో

ఉగాదిపండగ వచ్చింది! అనే చక్కనిగీతాన్ని శ్రీ వాడాడ ఉమామహేశ్వరరావుగారు రాయగా విజయనగరం నకుచెందిన శ్రావ్య మరియు విజయలక్ష్మి గార్లు గానంచేశారు. శశాంక్ అండ్ రష్మి ఎడిటింగ్ చేసిన చక్కని వీడియో AIPSKA వారి ఆధ్వర్యంలో రూపొందించారు.
సంగీతం బోగెల వెంకటేశ్వరరావు కీబోర్డు ..బలివాడప్రసాద్ తబలా ..అట్టాడ మహేష్ గాయని..బోగెల విజయలక్ష్మి మరియు సౌజన్య శ్రావ్య గేయరచన..వాడాడ ఉమామహేశ్వరరావు



## శ్రీమతి రాగ చంద్రిక గారిచే వేసవి శిబిరం

సమ్మర్ క్యాంప్ - శ్రీమతి పక్కి రాగం చంద్రిక
ఆన్లైన్ మరియు ఆఫ్లైన్
ఆడుతూ పాడుతూ నేర్చుకో

* గణితం లో కిటుకులు
* ఎక్కాలు
* ప్రాథమిక లెక్కలు త్వరగా చేయడానికి సాధన
* పద్యాలు
* శ్లోకాలు
* పురాణాలు
* జనరల్ నాలెడ్జ్
* అపరిచిత గద్యం
* గొప్ప వ్యక్తుల గురించి ప్రేరణ కలిగించే విషయాలు
* ఇంకా ఎన్నో ఆసక్తికర అంశాలు

ఈ నెల, అనగా ఏప్రిల్ 25 నుంచి మే 10వ తారీఖు వరకు.
ఆసక్తి ఉన్న వారు ఈ క్రింది నెంబర్ ను వాట్సాప్ ద్వారా సంప్రదించండి
7989470201

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## రంగ రంగ వైభవముగా కలం స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం

విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో ఏప్రిల్ 1న కలం స్నేహితులు-కళావేదిక వారి సాహిత్య కవి సమ్మేళనం వేడుకలు ఘనంగా నిర్వహించారు

తేదీ 01.04.2022 శుక్రవారం స్థానిక పౌరగ్రంథాలయంలో కలం స్నేహితుల కళావేదిక సాహసోపేత కవి సమ్మేళనం కార్యక్రమానికి ఈ ఏడాది కూడా మరో ముందడుగు వేసింది కలం స్నేహితుల కళావేదిక సాహిత్యం పై మక్కువ తో చిన్న వయస్సు నుంచి... అరవై ఏళ్ళు దాటిన వారు కూడా ఈ సాహిత్య కవి సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనే చక్కటి అవకాశం కల్పించింది ఈ కళా వేదిక... ఈ సాహిత్య క్రతువులో పాల్గొనే అద్భుత అవకాశం చాలామంది సాహిత్య మక్కువులకు దక్కింది... శుభకృత్ నామ నూతన తెలుగు సంవత్సర శుభముహూర్తాన అనిర్వచనీయ పదజాలాలతో కవులు తమ కవితలను ఆలపించగా... ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడేల, తెలుగు భాష పై ఉండే మమకారం..... యాధ్రుచ్చికం కాబోలు.... వేదిక పేరే పౌరగ్రంథాలయం..... ఇంతటి ఘన పండిత సత్కారాలు అందుకున్న నేటి మేటికవులకుకలం స్నేహితుల ప్రశస్తం... శిరోధార్యం.... అని చెప్పక తప్పదు.

మధ్యాహ్నం 1:00 కి పౌర గ్రంథాలయం ప్రాంగణం కలకలలాడుతూ కలల వేదిక, ఆహుతులను ఆకట్టుకుంటూ పూర్తి సంప్రదాయబద్ధ వాతావరణం నెలకొన్నది. సుదూర ప్రాంతాల నుంచి నరసన్నపేట, శ్రీకాకుళం, విజయనగరం, గజపతినగరం, తిరుపతి, హైదరాబాద్, సింగపూర్ ప్రాంతాలనుంచి ఒక్కొక్కరూ వేదిక వద్దకు వస్తూ... ఒకరినొకరు కరచాలనంతో కుటుంబ సమ్మేళన వాతావరణం నెలకొన్నది. క్రమశిక్షణకు మారుపేరు వేదిక ఖచ్చితంగా మధ్యాహ్నం రెండు గంటలక కలం స్నేహితులకళావేదిక సంధానకర్త శ్రీ డబ్బీరు గోవింద రావు ప్రార్థనా గీతంతో ప్రారంభమైన ఈ క్రతువు వేదిక వ్యవస్థాపకులు శ్రీ బలివాడ సత్యారావు, సర్వశ్రీ డబ్బీరు గోవింద రావు ,గౌరీ ప్రసాద రావు క రకవలస,సదాశివుని లక్ష్మణ్రావు, బలివాడ హరిబాబు,,జన్ను(మహంతి వెంకట చంద్రబాబు,కుప్పిలి భీమేశ్వరరావు అడ్మిన్స్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైనది..

ఈ కార్యక్రమంలో.... సుమారు 50 మంది కవులు తమ కవితలను చదివి సాహిత్య సత్కారాలు అందుకున్నారు ఎందరో శిష్టకరణ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కలం స్నేహితుల కళావేదిక ఇచ్చే* గౌరవ సత్కారాన్ని అందుకున్నారు

కవిసమ్మేళనంలో హాజరయిన కవులు/కవయిత్రులకు జరిగిన సన్మానంలో నుదుటబొట్టును పెట్టి, పన్నీరు చిలకరించి, కిరీటధారణచేసి, ఫలం, పుష్పగుచ్చం (ఫ్లవర్ బొకే ), విరిదండ (పూలమాల), జ్ఞాపిక (మెమెంటో ) మరియు ప్రశంసాపత్రం అందజేసి దుశ్శాలువ తో వేదాశీర్వచనం చేస్తుండగా సత్కరించారు. ఈ సత్కారాన్ని విడివిడిగా ఫోటోతీయించారు.

ఈ కార్యక్రమం ఇంత ఘన విజయం సాధించినందుకు ప్రోత్సహించే కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తుంది కలం స్నేహితుల కళావేదిక



















## చిత్రకవితలు

ప్రపంచ కవిత దినోత్సవ చిత్రం, ఆచర్య దేవోభవ, ఇంద్రధనస్సు, తల్లి కొంగు గొడుగు మొదలైన చిత్రాలు ప్రతి బుధవారం శ్రీ కరకవలస గౌరీ ప్రసాద్ నిర్వహణలో సుమారు 40 కవులు పాల్గొన్నారు.







# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివాహ వేదిక లేఖ తరఫు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | కీర్తి |
| ఇంటిపేరు | డవీరు |
| తండ్రి పేరు | డి.నాగేశ్వరరావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 27-May-1998 |
| నక్షత్రం | మృగశిర |
| ఎత్తు | 4' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | దువాడా, విజాగ్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ప్రభుత్వ ఉద్యోగి, ఏ డిగ్రీ అయినా, శ్రీకాకుళం, |

| | |
|---|---|
| పేరు | సాయి స్పందన |
| ఇంటిపేరు | ఉరిటి |
| తండ్రి పేరు | ఐ.శ్రీనివాసరావు |
| గోత్రం | నాగేశ్వరా |
| పుట్టిన తేది | 29-Jun-1996 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | స్నేహపూర్వక కుటుంబం, |

| | |
|---|---|
| పేరు | ఉత్కర్ష |
| ఇంటిపేరు | దశమంతరావు |
| తండ్రి పేరు | డి.ఎస్.దుర్గానంద్ |
| గోత్రం | అల్విషా |
| పుట్టిన తేది | 5-Apr-1992 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 5' 4" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి భారతీయ భారతీయ సంస్థ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | M.SC( TECH) |
| ప్రాధాన్యత | ఉద్యోగాలు మాత్రమే; |



| | |
|---|---|
| పేరు | గౌరీనాథ్ |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | కె.వి.ఎల్.ఎన్.శర్మ |
| గోత్రం | యాజ్ఞ వాల్క్య బ్రహ్మ ఋషి - |
| పుట్టిన తేది | 6-Nov-1983 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5'10" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి టాటా మోటార్స్ |
| పనిచేసే స్థలం | విజాగ్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | హరీష్ కుమార్ |
| ఇంటిపేరు | భాదుర్గా |
| తండ్రి పేరు | బి.మోహనరావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 29-Jul-1992 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఇన్ఫోసిస్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఉద్యోగం, పాన్-ఇండియా, ఏదైనా డిగ్రీ |

| | |
|---|---|
| పేరు | జగదీష్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బిహ్రా |
| తండ్రి పేరు | బి.దామోదరపట్నాయక్ |
| గోత్రం | భరద్వాజా |
| పుట్టిన తేది | 14-May-1982 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి అద్యూటెక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | విజాగ్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | గ్రాడ్యుయేట్, కట్నం లేని స్నేహపూర్వక |

| | |
|---|---|
| పేరు | నరేష్ కుమార్ |
| ఇంటిపేరు | నందివాడ |
| తండ్రి పేరు | ఎన్.సింహాచలం |
| గోత్రం | విశ్వమిత్రా |
| పుట్టిన తేది | 20-Oct-1982 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, హైదరాబాద్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | రామ పట్నాయక్ |
| ఇంటిపేరు | నాగమంత్రి |
| తండ్రి పేరు | వెంకట రమణ |
| గోత్రం | అనగిరాసా |
| పుట్టిన తేది | 1-Oct-1989 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 2" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | వ్యాపారం |
| పనిచేసే స్థలం | విశాఖపట్నం |
| విద్యార్హత | 10TH / SSC |
| ప్రాధాన్యత | 10 వ తరగతి పైన, స్నేహపూర్వక |

### ఒడిశా సంఘము వారి వివాహ పరిచయ పత్రిక

శిష్టకరన్ అసోసియేషన్, భువనేశ్వర్, ఒడిశా వివాహ పరిచయ పత్రిక (కలర్ పిడిఎఫ్ )లో విడుదల. ప్రతి సంవత్సరమం లాగానే "శీతల షష్ఠి "(శివ పార్వతుల వివాహ దినోత్సవము) జూన్ 5, 2022 రోజు శ్రీ ప్రో. రఘునాథ్ పట్నాయక్, ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఎస్.కె.వి.భువనేశ్వర్, పూజ కార్యక్రమాల అనంతరం విడుదల చేయడానికి నిర్ణయించారు.ఈ పత్రికలో తమ పెళ్లి కావలిసిన యువతీ యువకుల వివరాలు ఈ క్రింద సూచించిన క్రమ సంఖ్య లో, ఫోటో పొందుపర్చినట్లు sistakaranbbs@gmail.com పంపగలరని డా.భీమారావు తెలిపారు.





ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశమంత్రి - 96405 67625

# ఆరోగ్యమస్తు

## వేడి సంబంధిత అనారోగ్యాలు

**కీలక వాస్తవాలు**: వాతావరణ మార్పుల కారణంగా జనాభా వేడికి గురికావడం పెరుగుతోంది మరియు ధోరణి కొనసాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా, విపరీతమైన ఉష్ణోగ్రత సంఘటనలు వాటి తరచుగా సంభవించడము వ్యవధి మరియు వాటిల్లో పెరుగుతున్నట్లు గమనించవచ్చు పరిమాణం. 2000 మరియు 2016 మధ్య, వేడి తరంగాలకు గురయ్యే వారి సంఖ్య పెరిగింది

సుమారు 125 మిలియన్లు. అధిక వేడికి గురికావడం మానవులందరికీ విస్తృతమైన శారీరక ప్రభావాలను కలిగి ఉంటుంది, తరచుగా విస్తరిస్తుంది. ఇప్పటికే ఉన్న పరిస్థితులు మరియు అకాల మరణం మరియు వైకల్యం ఫలితంగా.






# ఆరోగ్యమస్తు

# Heat Related Illness- Beat the Heat

## ప్రజానీకం ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

మీ నివాస స్థలాన్ని చల్లగా ఉంచడం లక్ష్యంగా పెట్టుకోండి. గది ఉష్ణోగ్రత 08:00 మరియు 10:00 మధ్య, 13:00 వద్ద మరియు తనిఖీ చేయండి రాత్రి 22:00 తర్వాత. ఆదర్శవంతంగా, గది ఉష్ణోగ్రత పగటిపూట 32 C కంటే తక్కువగా ఉండాలి మరియు రాత్రి సమయంలో 24 C. ఇది శిశువులకు లేదా 60 ఏళ్లు పైబడిన వారికి లేదా వారికి చాలా ముఖ్యం దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితులు ఉన్నాయి.

• మీ ఇంటిని చల్లబరచడానికి రాత్రి గాలిని ఉపయోగించండి. రాత్రి మరియు ప్రారంభ సమయంలో అన్ని కిటికీలు మరియు షట్టర్లు తెరవండి

ఉదయం, బయట ఉష్ణోగ్రత తక్కువగా ఉన్నప్పుడు (అలా చేయడం సురక్షితంగా ఉంటే).

• అపార్ట్‌మెంట్ లేదా ఇంటి లోపల వేడి భారాన్ని తగ్గించండి. కిటికీలు మరియు షట్టర్‌లను మూసివేయండి (అందుబాటులో ఉంటే) ముఖ్యంగా పగటిపూట సూర్యునికి ఎదురుగా ఉంటాయి. కృత్రిమ లైటింగ్ మరియు అనేక విద్యుత్తులను ఆఫ్ చేయండి సాధ్యమైనంత పరికరాలు.

• ఉదయం లేదా మధ్యాహ్నం సూర్యరశ్మిని పొందే కిటికీలపై షేడ్స్, డ్రేపరీలు, గుడారాలు లేదా లౌవర్‌లను వేలాడదీయండి.

• గదిలోని గాలిని చల్లబరచడానికి తడి తువ్వాలను వేలాడదీయండి. అదే సమయంలో గాలి యొక్క తేమ పెరుగుతుందని గమనించండి.

• మీ నివాసం ఎయిర్ కండిషన్ చేయబడితే, తలుపులు మరియు కిటికీలను మూసివేసి, విద్యుత్తును అవసరం లేకుండా ఆదా చేసుకోండి

శక్తి అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి మరియు కమ్యూనిటీ-వ్యాప్తంగా ఉండే అవకాశాన్ని తగ్గించడానికి మిమ్మల్ని చల్లగా ఉంచండి అంతరాయం.

• ఎలక్ట్రిక్ ఫ్యాన్లు ఉపశమనం కలిగించవచ్చు, కానీ ఉష్ణోగ్రత 35 C కంటే ఎక్కువగా ఉన్నప్పుడు, వేడికి సంబంధించిన వాటిని నిరోధించకపోవచ్చు

రోగము. ద్రవాలు తాగడం ముఖ్యం.

వేడి నుండి దూరంగా ఉంచండి

• ఇంటిలోని చల్లని గదికి వెళ్లండి, ముఖ్యంగా రాత్రి సమయంలో.

• మీ ఇంటిని చల్లగా ఉంచడం సాధ్యం కాకపోతే, రోజులో 2-3 గంటలు చల్లని ప్రదేశంలో గడపండి (ఉదా.

ఎయిర్ కండిషన్డ్ పబ్లిక్ బిల్డింగ్).

• రోజులో అత్యంత వేడిగా ఉండే సమయంలో బయటికి వెళ్లడం మానుకోండి.

• మీకు వీలైతే కఠినమైన శారీరక శ్రమను నివారించండి. మీరు తప్పనిసరిగా శ్రమతో కూడిన కార్యాచరణను చేయవలసి వస్తే, చక్కని సమయంలో చేయండి

రోజులో కొంత భాగం, ఇది సాధారణంగా ఉదయం 4:00 మరియు 7:00 మధ్య ఉంటుంది.

• నీడలో ఉండండి.

• పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను లేదా జంతువులను వదిలి వెళ్లవద్దు.

శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి

• చల్లని జల్లులు లేదా స్నానాలు చేయండి. ప్రత్యామ్నాయాలలో కోల్డ్ ప్యాక్‌లు మరియు చుట్టలు, తువ్వాళ్లు, స్పాంజింగ్, ఫుట్ బాత్‌లు,

మొదలైనవి

• సహజ పదార్థాలతో కూడిన తేలికైన, వదులుగా ఉండే దుస్తులను ధరించండి. మీరు బయటికి వెళితే, వెడల్పుగా ఉన్న టోపీ లేదా టోపీని ధరించండి

మరియు సన్ గ్లాసెస్.

• వేడి పేరుకుపోకుండా ఉండటానికి లైట్ బెడ్ లినెన్ మరియు షీట్‌లను ఉపయోగించండి మరియు కుషన్‌లు లేవు.

• క్రమంగా త్రాగండి, అయితే ఆల్కహాల్ మరియు ఎక్కువ కెఫిన్ మరియు చక్కెరను నివారించండి.

• చిన్న భోజనం తినండి మరియు తరచుగా తినండి. ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి

తీవ్రమైన లక్షణాలు ఉన్నట్లయితే ఆసుపత్రిని సందర్శించండి/ వైద్యుడిని సంప్రదించండి

మూలం: WHO వాస్తవ నివేదిక పత్రం

## Beauty ఆరోగ్యమస్తు

# చేతుల పోషణ, కళ్లు మరియు పెదవి సంరక్షణ

హైద్రాబాదు వాసి శ్రీమతి. రష్మీ రాణి పట్నాయక్ గారి ఇంటి చిట్కాలు లేఖ లో మీకోసం. ఈ శీర్షికలో చేతులకు,కళ్ళకు, పెదాల కొరకు తీసుకోవలసిన జాగర్తలతో  పాటు ఆభరణాల గూర్చి కూడా చెప్పటం జరిగింది

### నాజూకు చేతుల కోసం

మీకు కావాల్సినవి, చేయాల్సినవి

1. రెండు చెంచాల తేనే మరియూ రెండు చెంచాల కొబ్బరి నూనె బాగా కలిపి ఉంచుకోండి
2. ఆ మిశ్రమాన్ని చేతుల కు సున్నితంగా పట్టించండి.
3. ఒక ఇరవై నిమిషాల తరువాత చేతులు శుభ్రపరచండి

ఇలా కొన్నిరోజుల పాటు చేసి చూడండి



నాజూకు చేతులు మీ సొంతం

### కళ్ళ కోసం జాగర్తలు

మీకు కాఫీ మంచు గడ్డ ఉపయోగాలు తెలుసా? ఇలా చేసి చుడండి,

1. కాఫీ పొడి ని నీటిలో కలపండి
2. ఆ కాఫీ ద్రావణాన్ని ఐస్ ట్రే లో పోసి డీప్ ఫ్రీజర్ లో పెట్టండి.
3. కొన్ని రోజుల పాటు ఆ  కాఫీ క్యూబుల్ని కళ్ల క్రింద సున్నితంగా మసాజ్ చేసి చూడండి.



కళ్ల చుట్టూ నల్లటి చారలతో పాటు, కళ్ళ క్రింద మెత్తలు కూడా మటు మాయం !



### పెదాల చుట్టూ పిగ్మెంటేషన్

తొలగించుకోవాలా? ఇలా చేసి చూడండి,

1. అర చెమ్చాడు శెనగపిండి, బియ్యం పిండి, తేనె మరియు ఒక చిటికెడు పసుపు కలిపి మిశ్రమాన్ని తయారు చేసి పెట్టు కోండి.
2. ఆ లేపనాన్ని పెదాల చుట్టూ పట్టించి కాస్తా  ఆరేదాకా వేచి ఉండండి
3. తరువాత నెమ్మదిగా మసాజ్ చెయ్యండి.

ఇలా కొన్ని సార్లు చేసాక పెదాలు పిగ్మెంటేషన్ మటుమాయం.

మీ స్టైల్ ని మెరుగు పరిచే ఆభరణాలు,



# సొగసు పెంచే ఆభరణాలు



### చోకెర్ నెక్లు:

ఈ నెక్లు, లెహె0గా చోళీ, పార్టీ వేర్ చీరలతో పాటు ధరిస్తే భారతీయత ఉట్టిపడుతుంది.



### కునుకుల్ రింగ్స్:

ఇప్పుడు ఈ రింగ్స్ ట్రెండీ, డెనిమ్ జీన్స్ టాప్స్ తో పాటు ధరిస్తే ఆధునికంగా ఉంటుంది.



### ముత్యాల సరం:

ఎవర్ గ్రీన్ ట్రెండిగ్ ఆభరణం అంటే ముత్యాల హారాలే, పొడుగు గౌన్లు, సంప్రదాయ వస్త్రాలతో పాటు ముత్యాల హారాలు ధరిస్తే అందం ద్విగుణీకృతం కావటం ఖాయం

## వ్యవస్థాపక సీమ

# సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా (ఎమ్.ఎస్.ఎం.ఇ.)

సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (MSME)

MSME మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ అపెక్స్ బాడీ. ఇది స్మాల్ & మీడియం ఎంటర్‌ప్రైజెస్ (SME) డివిజన్ మరియు ఆగ్రో & రూరల్ ఇండస్ట్రీ (ARI) డివిజన్ అని పిలువబడే రెండు విభాగాలను కలిగి ఉంది.

ఇది డెవలప్‌మెంట్ కమిషనర్ (MSME), ఖాదీ & విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, కాయిర్ బోర్డ్ మరియు నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ అనే నాలుగు విభాగాలను కలిగి ఉంది.

MSME అంటే మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్‌ప్రైజెస్. ప్రభుత్వం భారతదేశం, సూక్ష్మ, చిన్న & మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఈ రంగానికి చట్టపరమైన పరిధిని అందించడానికి MSME డెవలప్‌మెంట్ యాక్ట్ 2006గా పిలువబడే ఒక సమగ్ర చట్టాన్ని తీసుకువచ్చింది. అవసరాలను బట్టి చట్టాన్ని ఎప్పటికప్పుడు సవరించడం జరుగుతుంది.

చట్టం సంస్థలను రెండు వర్గాలుగా వర్గీకరిస్తుంది. వారు:

1. మాన్యుఫ్యాక్చరింగ్ ఎంటర్‌ప్రైజెస్, ఎంటర్‌ప్రైజ్ వస్తువుల ఉత్పత్తిలో నిమగ్నమై ఉంది- ఒక పెన్, ఒక పెన్సిల్, ఒక మెషిన్, సబ్బులు, సౌందర్య సాధనాలు, మొబైల్ ఫోన్ మొదలైనవి.

2. ఎంటర్‌ప్రైజెస్ రెండరింగ్ సేవలు, ఉదాహరణకు, రవాణా సేవ, హోటల్‌లు, కన్సల్టెన్సీ, టెస్టింగ్ ల్యాబ్‌లు మొదలైనవి.


MSME వర్గీకరణ

MSME మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ S.O.1702 (E) తేదీ 01-06-2020

వివిధ విభాగాలకు దేశవ్యాప్తంగా, అన్ని రాష్ట్రాల్లో కార్యాలయాలు ఉన్నాయి. అవి DC (MSME), KVIC కార్యాలయాలు, కాయిర్ బోర్డు కార్యాలయాలు మరియు NSIC కార్యాలయాల పరిధిలోని MSME అభివృద్ధి సంస్థలు. ఈ కార్యాలయాలు ఎక్కువగా రాష్ట్ర రాజధానులలో ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో వారు రాజధాని నగరానికి బదులుగా ప్రముఖ నగరంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నంలో కార్యాలయాలు ఉన్నాయి మరియు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌లో ఉన్నాయి. ఈ శాఖలు MSME సెక్టార్‌ను ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడం కోసం వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తాయి.


- అయ్యన్నమహంతి రామ కృష్ణారావు (ARK రావు), డైరెక్టర్ (రిటైర్డ్), O/o DC (MSME), Min ద్వారా వ్యాసం. MSME, భారత ప్రభుత్వం

# వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు




శ్రీమతి సౌజన్య కుప్పిలి ఇంటి నుండి పని చేయడానికి అవకాశాలను సృష్టిస్తుంది. ఆసక్తి గల అభ్యర్థులు కాంటాక్ట్ చేయవచ్చు. ఇరువైపులా పరస్పరం ప్రయోజనం పొందాలని లేఖ శుభాకాంక్షలు..

శ్రీ కె ప్రకాష్ అనే భర్త,మరియు శ్రీ విశ్వ తల్లి. ఆమె ఎంఎస్సీ చేసింది. మైక్రోబయాలజీ మరియు హెర్బల్ లైఫ్ న్యూట్రిషన్ కమ్యూనిటీ కోసం పని చేస్తోంది. ఆమె ఏదైనా అనారోగ్యానికి హితీ న్యూట్రిషన్ సపోర్ట్‌తో అవగాహన కల్పిస్తుంది. వారు ఉచిత లైవ్ వర్కౌట్‌లు, అవగాహన కార్యక్రమాలు మొదలైన వాటి ద్వారా ప్రతిరోజూ 9000+ మందికి ఆరోగ్యంపై సహాయం చేస్తున్నారు.



## ప్రతిభాస్థలి

# 'టెన్నిస్ ఫర్ ఆల్' - ధృవ్ బలివాడా, యుఎస్ఎ యొక్క త సంస్థ

ధ్రువ్ బలివాడ టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లోని బెలైర్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. అతను 9వ తరగతి చదువుతున్నప్పటి నుండి వారి పాఠశాల వర్సిటీ టెన్నిస్ జట్టులో ఆడిన ఘనత అతనికి ఉంది. హైస్కూల్‌కు ముందు అతను తన 6వ తరగతి నుండి తన మిడిల్ స్కూల్ టెన్నిస్ జట్టులో ఉన్నాడు. ధృవ్ తన 11వ ఏట టెన్నిస్‌కు కోచ్‌గా పని చేయడం ప్రారంభించాడు.

2021 వేసవిలో ధ్రువ్ తన స్వంత టెన్నిస్ సంస్థను ప్రారంభించాడు- 'టెన్నిస్‌ఫోరాల్', టెన్నిస్ పాఠాలను భరించలేని తక్కువ-ఆదాయ నేపథ్యాల నుండి పిల్లలకు అందించడానికి ఉద్దేశించిన కోచింగ్ సంస్థ. ఇది సమాజానికి తిరిగి ఇచ్చే ధృవ్ మార్గం. U.S.A.లో, టెన్నిస్ పాఠాలు గంటకు $40-$100 వరకు ఉంటాయి, పరికరాలు, వస్త్రధారణ లేదా కోర్టు ఫీజులతో సహా కాదు. పోటాపోటీగా ఆడటం మరింత ఖర్చు అవుతుంది. అతను ఎంపికలను అందించాలనుకున్నాడు, "పేద ప్రాంతాల నుండి వచ్చే వ్యక్తులు ఆ ఖర్చులను చెల్లించలేరని నాకు తెలుసు, కాబట్టి 'టెన్నిస్‌ఫోరాల్' వారికి సేవలు అందిస్తుంది."

అతను సంస్థను స్థాపించాడు మరియు అతని ముగ్గురు టెన్నిస్ స్నేహితులు దానిని స్థాపించడంలో సహాయం చేసారు. వారు తమ వెబ్‌పేజీని రూపొందించారు https://tennisforall.us., వ్యాపార ప్రతిపాదనను రూపొందించారు, ప్రచారం చేసారు, ఫ్లైయర్‌లతో పొరుగు ప్రాంతాలను కాన్వాస్ చేసారు మరియు షెడ్యూల్‌లు, ఇమెయిల్‌లు, పాఠాలను సెటప్ చేసారు.

వారు 2021 వేసవిలో 4 కోచ్‌ల మధ్య 12 మంది పిల్లలకు శిక్షణ ఇచ్చారు. కఠినమైన హోంవర్క్ మరియు ఇతర అసైన్‌మెంట్‌ల కారణంగా పాఠశాల వారికి రెగ్యులర్ పాఠాలను కొనసాగించడం కష్టతరం చేసింది. అయినప్పటికీ, వారు సమ్మర్ కోచింగ్ సెషన్‌లను 2022 వేసవిలో సెటప్ చేయడానికి ఇప్పటికే పని చేస్తున్నారు.

టెన్నిస్ ఎప్పుడూ ధృవ్‌కి సంతోషకరమైన జ్ఞాపకాలను అందించలేదు. అతను 13 సంవత్సరాల వయస్సులో పోటీగా ఆడటం ప్రారంభించినప్పుడు, అతనికి బాగా నేర్చుకునే వక్రత ఉంది. అతని మొదటి టోర్నమెంట్ అతని మొదటి ఓటమిని సూచిస్తుంది. టెన్నిస్ అనేది ఒక మానసిక గేమ్, ఎందుకంటే ఆటలో శిక్షణ పొందడంలో ఆటగాడికి ఎటువంటి మార్పు ఉండదు, మరియు ఒంటరిగా కూర్చుని అతని పనితీరు, మంచి లేదా చెడు, తనకు తానుగా అంచనా వేయవచ్చు.

కానీ అతను ఆటతో అతుక్కుపోయాడు మరియు అతను వీలైనప్పుడల్లా ప్రాక్టీస్ చేశాడు మరియు అతను 9వ తరగతికి వెళ్తున్నప్పుడు వేసవిలో అతని ఆటలో తీవ్రమైన మెరుగుదలలను చూశాడు. తనపై మరియు అతని ఆటపై అతనికి ఉన్న విశ్వాసం చాలా వేగంగా పెరిగింది మరియు అతను పొందిన అనుభవాలు మరపురానివి. "ఇదంతా పట్టుదల గురించి," అతను చెప్పాడు.

తన కుటుంబంతో కలిసి ఫిబ్రవరిలో డల్లాస్ ఓపెన్‌కు వెళ్లడం అదృష్టంగా భావించినందుకు అతను కొంతమంది గొప్ప టెన్నిస్ ఆటగాళ్లను కలుసుకున్నాడు. #17వ ర్యాంక్‌లో ఉన్న రీల్లీ ఒపెల్కాతో అలాంటి చిత్రం ఒకటి. ఇతర టెన్నిస్ స్టార్లలో ఇస్నర్, బ్రూక్స్‌బీ మొదలైనవారు ఉన్నారు.






ధృవ్ తన స్కూల్‌లో టాప్ GPAని కొనసాగిస్తున్నప్పుడు డిబేట్‌ని కూడా ఇష్టపడ్డాడు.

ధృవ్ సాయి బలివాడ శ్రీ సురేష్ బలివాడ మరియు శ్రీమతి సుమతిల పెద్ద కుమారుడు. అతను స్వర్గీయ శ్రీ బలివాడ రామారావు మరియు శ్రీమతి మనవడు. పితృ పక్షాన జగన్ మోహిని బలివాడ. తల్లి వైపు ఉండగా, అతని తాతలు పక్కి కుటుంబానికి చెందినవారు, శ్రీ P.E.S. విద్యాసాగర్ మరియు శ్రీమతి. రామ

వీటిని కూడా సందర్శించవచ్చు:

https://threepennypress.org/features/2022/03/29/varsity-tennis-player-founds-coaching-organization/

# భువన కరణం

## సాహితీ మూర్తులతో నా అనుభవాలు - రెండవ భాగం

అక్షరవాచస్పతి, రామాయణ, భారత, భాగవతాలు మరియు నాలుగు వేదాలను తెలుగులో అనువదించిన మహా సాహితీమూర్తి శ్రీమాన్ దాశరథి రంగాచార్య గారితో గడిపిన నా అమూల్యమైన క్షణాలను గురించి ముచ్చటిస్తాను. వారు ఇంతకు ముందు జనపథమ్ ,చిల్లర దేవుళ్ళు , జనరంగం మొదలైన మంచి రచనలు చేశారు .

నైజాం నిరంకుశ పాలన నెదిరించి పోరాడిన రంగడు ఈ రంగాచార్య. వీరు నా తెలంగాణా కోటి రత్నాల వీణ అన్న కవి శ్రీమాన్ దాశరథి కృష్ణమాచార్య సోదరులు .

వీరితో నా పరిచయం 1997లో వారికి మా సంస్థ సహృదయ సాహితీ మహాకవి గురజాడ అవార్డ్ స్వీకరించడానికి విశాఖ వచ్చిన సందర్భంలో. వారి రాకకు ముందుగా వారి రచనలు జనపదం, చిల్లర దేవులు, దేహదాసు ఉత్తరాలు, జనరంగం ల పై చర్చా గోష్టి నిర్వహించాము. వారి కవిత్వం జనరంగం గురించి నేను ప్రసంగించాను. వారు సెప్టెంబర్ 21న మహాకవి గురజాడ అవార్డు స్వీకరించి చేసిన ప్రసంగం మరచి పోలేనిది ఆధునిక సాహిత్యం నుంచి సనాతన ధర్మం , వేదాలు ,వేదాంగాలు ఉపనిషత్తుల గురించి , సాహిత్య పరమావధి గురించి చక్కని ప్రసంగం చేశారు దాశరథి రంగాచార్య గారు .మర్నాడు విశాఖ పోర్ట్ గెస్ట్ హౌవుస్ లోనూ . హోటల్ మేఘాలయ లోనూ జరిగిన సాహితి వేత్తల, విలేఖరుల సమావేశం లో సాహిత్యం పై వారి ప్రశ్నలకు సవివరముగా జవాబులు ఇచ్చారు. ఆ సందర్భంలో నేను కవిత్వం , సామాజిక ప్రయోజనం గురించి అడుగగా వారు చక్కని ఉదాహరణలతో జవాబు ఇచ్చారు .

దాశరథి రంగాచార్య గారు విశాఖపట్నం లో ఉన్నంతవరకు నేను, మా అధ్యక్షులు శ్రీమాన్ చిత్రకవి ఆత్రేయ, కొత్తుర్తి భాస్కర రావు ల మధ్య జరిగిన సాహిత్య చర్చలు నాకు సాహిత్యంలో ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగ పడింది. వారితో పరిచయం స్నేహంగా మారి నేను ఎప్పుడు హైదరాబాద్ వెళ్ళినా వెస్ట్ మారేడుపల్లి లో వారి గృహానికి వెళ్ళి దర్శించుకునే వాడిని . వారు 1997 సెప్టెంబర్ 25న హైదరాబాద్ వెళ్ళిన వెంటనే సస్నేహంగా, అభిమానంతో రాసిన ఉత్తరం ఇప్పటికీ నావద్ద ఉన్నది. ఆ ఉత్తరం ఇలా సాగింది ...

“మిత్రులు ప్రభాకర రావు గారికి,

నమస్సులు. మీరు వాస్తవంగా శేఖరమంత్రులే, సభలు జయప్రదం కావడానికి చిత్తశుద్ధితో, నిర్విరామంగ కృషి చేశారు. అందుకు భాగవదనుగ్రహం తోడైంది. సభలు జయవిజయముగా పూర్తి అయినాయి. మేము బండి దిగిన దగ్గరనుండి ,బండి ఎక్కేవరకు నీడలా మాకు తోడుగా ఉంది సకల సౌకర్యాలు కలిగించి నందులకు మేము ఎంతో కృతజ్ఞులము .మీ వదనంలో నిత్యం కనిపించే చిరునవ్వు మా దగ్గర ఉండిపోయింది .అది దాని బొమ్మ ,అసలు మీ దగ్గరే ఉంది .అన్ని అవకాశాలు సానుకూలం కావు. కొన్ని ఒకప్పుడే కల్గుతాయి అలాంటివి మీ సభల అనుభూతి, మీ మైత్రి.

అది కలకాలం వర్ధిల్లాలి... మీ శ్రీమతికి ఆశీస్సులు

దాశరథి రంగాచార్య, హైదరాబాద్, 25-9-97

ఆతర్వాత 27-1-1998న దాశరథి రంకాచార్య గారు నాలుగు వేదాలు తెలుగు లోకి అనువదించి నాకు ఒక ఉత్తరం రాస్తూ

నమస్తే ...

క్షేమం, భగదనుగ్రహం వలన సాహిత్య చరిత్రలో తొలిసారి నాలుగు వేదాల ఆంధ్ర వచనానువాదం పూర్తి చేయ గలిగానని చెప్పడానికి సంతసిస్తున్నాను .

దాశరథి రంగాచార్య.


ఆ విధంగా అంతటి మహోన్నత వ్యక్తితో నా సాహిత్య మైత్రి, సహచరణం జరిగింది. మహానుభావులు గంధపు చెట్ల వంటివారు వారి సాహితీ సుపరిమళాలు మా లాంటి వారికి కూడా పంచి పెడతారు . ఆ మహోన్నత సాహితి మూర్తికి శతాధిక నమస్సులు


*- శేఖరమంత్రి ప్రభాకర్,*

*అధ్యక్షులు, సహృదయ సాహితి, విశాఖపట్నం*









## భువన కరణం

# వెండితెరపై మెరుస్తున్న సంధ్యారాణి

"సినిమాల్లో నటించాలి, అందులో రాణించాలనే" వజ్రసంకల్పంతో మొక్కవోని దీక్షతో అడుగులు ముందుకు వేసిన కుమారి రవిపల్లి సంధ్యారాణి చదువుకుంటూనే ఉద్యోగం చేస్తూ ఉద్యోగం చేస్తూనే సినిమా ప్రయత్నాలు చేస్తూ- సినిమాల్లో నటిస్తూ తెలుగు సినిమా రంగంలో తనకంటూ మెల్లగా ఓ చిన్న స్థానం సంపాదించుకునే దిశగా ముందుకు సాగుతోంది.

"వీధి బాలలు" అనే చిత్రంలో రిపోర్టర్ రోల్ ప్లే చేయడంతో నటిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ విజయనగరం ముద్దుబిడ్డ రామ్ చరణ్-బోయపాటి శ్రీనుల "వినయవిధేయ రామ, శేఖర్ కమ్ముల-నాగ చైతన్యల "లవ్ స్టోరీ", రవితేజ-గోపీచంద్ మలినేనిల "క్రాక్" వంటి పెద్ద చిత్రాలలో చిన్న చిన్న పాత్రలు పోషించి. "పద్మశ్రీ, పల్లెటూరి అమ్మాయి" చిత్రాల్లో హీరోయిన్ గా నటించి మెప్పించింది. "సినిమాల్లో నటించడం, నాకు ఇచ్చిన పాత్రల్లో మెప్పించడం నాకిష్టం. "హీరోయినా, లేడి విలనా, క్యారక్టర్ ఆర్టిస్టా? వంటి విషయాలకు నేను అస్సలు ప్రాధాన్యత ఇవ్వను" అంటున్న సంధ్యారాణి యోగాలో నిష్ణాతురాలు. అలాగే మంచి డైటీషియన్ కూడా. సినిమాల్లో బిజీగా ఉన్నా తన యోగా ప్రావీణ్యాన్ని, డైటీషియన్ నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకుంటూ హెల్త్ కన్సల్టెంట్ గానూ సేవలందిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది.

"1997, అమ్మవారి మహత్యం, లోకరక్షకుడు, కడప వెబ్ సిరీస్, నేను నా లల్లి, శ్రీలత-ఓటిటి మూవీ, హిందీ వెబ్ సిరీస్"లలో మెయిన్ రోల్, విలన్ రోల్, స్పెషల్ రోల్ వంటివి చేసి... తన ప్రతిభను ఘనంగా ప్రకటించుకున్న ఈ రావిపల్లివారి అమ్మాయి తేజ, శ్రీధర్ సీపాన తదితర దర్శకుల సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ బిజీగా ఉంది.

ప్రఖ్యాత దర్శకులు తేజ, శేఖర్ కమ్ముల, బోయపాటి శ్రీను, గోపిచంద్ మలినేని వంటి దర్శకుల నుంచి కితాబులందుకోవడం నటిగా తన ఆత్మస్థైర్యాన్ని ఇనుమడింపజేసిందని చెబుతున్న సంధ్యారాణి రోజుకి కనీసం ఓ గంట సేపైనా వ్యాయామానికి కేటాయించుకోవాలని సూచన చేస్తుంది. "అలా చేయకుంటే మనమే మనకు అన్యాయం చేసుకున్నట్లు" అని రాణి పేర్కొంది. తన నటనను మెరుగు పరుచుకోవడానికి భాషాభేదం లేకుండా రోజుకు ఒకటి రెండు సినిమాలైనా చూడకుండా తన దినచర్యను ముగించడానికి ఇష్టపడని సంధ్య టైమ్ చాలా విలువైనదని, సమయాన్ని సద్వినియోగం చేసుకున్నవాళ్ళు మాత్రమే జీవితంలో రాణిస్తారని నమ్ముతానని చెబుతుంది. అభినయం, ఆత్మస్థైర్యంతోపాటు సమయపాలన, క్రమశిక్షణలకు తోడు చక్కని నడవడిక, మాట పొందిక పుష్కలంగా కలిగిన "రావిపల్లి సంధ్యారాణి" నటిగా మరిన్ని మెట్లు వడివడిగా ఎక్కాలని కోరుకుందాం!!









# మన సాంప్రదాయ సంపద

## సంస్కృత వాక్యాలకి మూల శ్లోకాలు -5 వ భాగం

మనం తరుచుగా వినే కొన్ని సంస్కృత వాక్యాలకి మూల శ్లోకాలు తెలుసుకోవాలని అనిపించడం సహజం కదా! అలాంటి వాటిని కొన్నింటిని మీకోసం సిద్ధం చేశారు. చూడండి:

ముందుగా మనం తరుచుగా వినే మూల వాక్యాలు ఇవి:

సిద్ధ మన్నం ఫలం పక్వం
నారీ ప్రథమ యౌవ్వనం
కాలక్షేపం నకర్తవ్యం
ఆలస్యం అమృతం విషమ్

￼వండిన అన్నాన్ని భుజించడానికీ, పండిన పండును కొరుక్కు తినడానికీ, యౌవ్వన వతి పొందును స్వీకరించడానికీ ఆలస్యం చేయ రాదు సుమా! ఆలస్యం చేస్తే అమృతం కూడా విషమై పోతుంది. అన్నం చల్లారి పోవడం, పండు కుళ్ళి పోవడం, యౌవ్వనం తరగి పోవడం జరుగుతాయి. ఆలస్యం చేయడం వల్ల అమృతం కూడా విషతుల్యమవుతుంది.

విశ్వా మాత్రా హి పశుషు, కర్ద మేషు జలేషుచ
అంధే తమసి వార్ధక్యే, దండం దశ గుణం భవేత్.

పక్షులు, కుక్కలు, శత్రువులు, పాములు, పశువులు వీటిని అదుపు చేయడానికి వరుసగా, బురదలో, నీటిలో, చీకటిలో, గ్రుడ్డితనంలో, ముసలి తనంలో సాయంగా ఉండేది చేతి కర్ర. అందు వల్ల దండానికి (కర్రకి) దశగుణాలు ఉన్నాయి సుమీ!

ఇవీ మూల వాక్యాలకి పూర్తి పాఠాలు.

పూర్వులు చెప్పిన దానిని మార్చరాదు (సశేషం)

*-జె.వి. చంద్రబాబు*

## శ్రీ రామ నవమి, సర్వమంగళ దుర్గమ్మ ల సంబరాలు లో శిష్టకరణాలు

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలో మరియు శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా కోటబొమ్మాళి, జలుమూరు, ఖుద్దాం, బాలసీమ, నందిగాం, ప్రాంతాల్లో ప్రతీ సంవత్సరం శ్రీరామ నవమి రోజుమన శిష్ట కరణాలుకు ఇలవేల్పు లు అయిన సర్వమంగళ అమ్మవారు మరియు దుర్గాదేవి లకు సంబరాలు నిర్వహించడం ఆనవాయితి.

అమ్మవారికి మార్పు చేప, పావురం, నల్ల మేకపోతు, నలుపు, ఎరుపు చీరలను మొక్కుబడి చేసి, మునగాకు కూర, చలిమిడి, జనుగు బూరెలు నైవేద్యం చేసి సంబరం చేస్తారు.

ఈ కార్యక్రమంలో ఇద్దరు అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తారు. నల్ల మేకపోతు, నల్ల చీర, సర్వమంగళ అమ్మకు, తెల్ల మేకపోతు, ఎర్రచీర దుర్గమ్మకు నైవేద్యం చేస్తారు. ఈ సంబరాలు చూడడానికి కొంత భయంగా ఉన్నప్పటికి డప్పు వాయిద్యాలు, సన్నాయి మేళాలు, శంఖు నాదాలుతో, గుగ్గిలం ధూపాలుతో భక్తి పారవశ్యం పొంగిపొర్లుతుంది. బంధుమిత్రులు రాకతో , చలువపందిర్లుతో వేడుక కోలాహలం గా జరుగుతుంది. కొందరికి ప్రతీ సంవత్సరం చేస్తే, కొందరు 3, 5 సంవత్సరాల కు చేస్తారు.

శిష్టకరణ కులస్తులు ప్రాచీన వైభవానికి గుర్తులుగా, రాజుల కాలం నుండి మనకు ప్రసాదించబడిన ఖడ్గాలు, దేవతలు ఈ ఉత్సవాలు లో పూజింప బడుతున్నాయి. కొలిచిన వారికి కొంగు బంగారంగా, నమ్మిన వారికి నట్టింట వేల్పులు గా ఉన్న సర్వమంగళ, దుర్గమ్మలకు పూజలు చేసి తరించే రోజు సమీపించడంతో శిష్టకరణాల ఇల్లు పండుగ వాతావరణం సంతరించుకున్నాయి.

*-రాజేష్ బెహ్రా*

## నేను ఎవరు?

నేను నా ఇంద్రియాలు కాదు, నేను నా ఇంద్రియ అవయవాలు కాదు, నేను నా శరీరం కాదు, నేను నా మనస్సు కాదు, నేను నా వ్యక్తిత్వం కూడా కాదు.



*Giridhar is a spiritual seeker graced by realized Gurus Shri Badarinayanji and Leslie Temple Thurston.*

నేను ఎవరు? నేను నా శరీరాన్ని చూడగలిగితే నేను శరీరం కాదు. నేను నా మనస్సును చూడగలిగితే, నేను మనస్సు కాదు. నేను నా వ్యక్తిత్వం కూడా చూడగలను మరియు అది ఎలా పనిచేస్తుంది చూడగలను, కాబట్టి నేను నా వ్యక్తిత్వం కూడా కాదు. నేను నా అహంకారం కాదు. అహంకరం నన్ను వ్యక్తిత్వం నేనే అని ఆలోచించేలా ప్రేరేపిస్తుంది. కానీ లోతైన విచారణ మరొక విధంగా చెబుతుంది.

రమణ మహర్షి సాధకులను లోపలివైపుకి చూసేందుకు అభ్యాసం చేయమని మరియు ఎవరు చూస్తున్నారో విచారించమని కోరారు. అతను 'నాన్ యారు' ('నేను ఎవరు') అనే చిన్న గ్రంథాన్ని రచించాడు. నేను నిజంగా ఎవరు అనే అంశంని, తదితర విషయాలను విచారించాలని ఈ గ్రంథం సిఫార్సు చేస్తోంది.

ఒక సాధారణ వ్యక్తి తన వృత్తి లేదా తన వ్యక్తిత్వముని తాను అనుకుంటాడు. ఆధ్యాత్మిక భాషలో దీనిని కేవలం అహంకారం అని అంటారు. రమణ మహర్షి సూచించేది 'నేను' అనే భావన ఎక్కడ పుడుతుందో అక్కడ ఆ మూలాన్ని పట్టుకోవాలని. ప్రకాశం యొక్క నిజమైన మూలం నేను. ప్రతి ప్రాపంచిక విషయాన్ని ప్రకాశించేది నేను. ఇది నేను. దీనితో ప్రపంచం తెలియ చెప్పబడుతుంది అనగా దీని వలెనే ప్రపంచము కనబడుతుంది. అది లేకుండా ప్రపంచం లేదు.

నిజమైన నేను మరుగున పడటానికి నేను అనే అహంకారమే కారణం. మనము పోషించే వృత్తులు మరియు పాత్రలు మనము మన నిజమైన నేనుని గుర్తించలేకపోతున్నట్టుగా చేస్తున్నాయి. 'నేను' అనుకున్నది ఎక్కడ నుండి ఉద్భవించిందో జాగ్రత్తగా గమనించడం ద్వారా

వ్యక్తిత్వం నుండి నిజమైన ఆత్మని వేరు చేయవచ్చు మరియు సత్యమైన ఆత్మని గ్రహించవచ్చు. ఈ రకమైన స్వీయ విచారణ పద్ధతి రమణ మహర్షివారిచే మోక్షానికి మరియు ఆత్మసాక్షాత్కారానికి సాధనంగా సూచించబడింది.

# ఐక్యవేదిక విశేషాలు

## భలేగుంది అందరితో దోస్తులు

శిష్టకరణ లేఖ మిత్రులు
భలేగుంది అందరితో దోస్తులు
పలుకుతారు స్వాగతాబివందనాలు
మంచి లేఖ సంపన్నులు
లేఖలతో వ్రాయటన్నుల సందేశాలు
కలం స్నేహితులు కదనాలు
కదిలించాయి స్పూర్తి నింపే నిజాలు

శిష్టకరణావళి సమాజహిత బోదలు
సంఘీబావ చరణాలు
స్నేహగీత దీపికాలు
లుంబూరు వారికి స్వాగతం
పలుక పలువురు ప్రముఖులు
అయినారు బంధుమిత్రపరివారులు
కలిసి నడవగా హైదరాబాదు వాసులు ....!"

*కొంతకాలం క్రితం, శ్రీ లుంబూరు శ్రీనివాస గారు హైదరాబాదు సందర్శించి కోర్ ఐక్యవేదిక బృందాన్ని కలిసినపుడు, పై పద్యాన్ని శ్రీ బలివాడ సత్యారావు గారు వ్రాసారు.*

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939

**ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

**ఉప ప్రచురణ కర్త**



వందన ఆదివిష్ణు
80560 18566

**సహ సంపాదకులు**



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**CORRESPONDENTS**



నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625



నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448



అనంత ప్రసాద్ డొంకాడ
తెలంగాణ
99634 36716



నారాయణరావు మోటూరి
తెలంగాణ
93462 50304



సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468



సత్యారావు బలివాడ
కలం స్నేహితులు
99633 44957



గౌరీప్రసాద్ కరకవలస
కలం స్నేహితులు
98930 31580



బాల గంగాధర్ మంత్రి
పశ్చిమ బెంగాల్
90467 86101



మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400



ఆర్తి పట్నాయక్
ఛత్తీస్ గఢ్
83191 11213

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు










ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: సురేష్ డబ్బీరు, రాజేష్ అంపాలం, భరత్ వికాస్, యజ్ఞ వివేక్, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం.

మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.